News Daily
ఎడిటర్ :
B. ఉపేందర్
cknews7484@gmail.com
Visit in :
www.cknewstv.in

# CK NEWS
చంద్ర కాంత్
తెలుగు దినపత్రిక

Website
cknewstv.in

సంపుటి : 02 | సంచిక :344 | ఖమ్మం | సోమవారం జనవరి 27, 2025 | CK NEWS | పేజీలు : 08

Hyderabad, Karimnagar, Khammam, Nalgonda, Nizamabad, Warangal, Mahabubnagar. Rangareddy, Medak, Adilabad



## ప్రజల ఆకాంక్షలు నెరవేర్చడానికి
# కృషి చేస్తున్నాం

### మనం ఎన్నుకున్న సర్పంచి గ్రామంలో లేకుంటే ఎలా ఉంటుంది?

- నారాయణపేట జిల్లా కోస్గిలో సభ
- కేసీఆర్ పై రేవంత్ రెడ్డి విమర్శనాస్త్రాలు
- ప్రతిపక్ష నేత సభకు రాని దుస్థితిని ఏమనాలి? అంటూ ఆగ్రహం
- విపక్ష నేతగా బాధ్యత నిర్వరించనప్పుడు ఆ పదవి ఎందుకు? అంటూ ప్రశ్న

వివరాలు 2లో..




## ఢిల్లీలో ఘనంగా ...
# గణతంత్ర దినోత్సవ వేడుకలు

### జాతీయ జెండాను ఆవిష్కరించిన రాష్ట్రపతి

- రిపబ్లిక్ డే సంబురం
- ఢిల్లీలో జాతీయ జెండాను ఆవిష్కరించిన రాష్ట్రపతి
- చీఫ్ గెస్టుగా హాజరైన ఇండోనేషియా అధ్యక్షుడు 9 కిలోమీటర్ల మేర పరేడ్
- 31 శకటాల ప్రదర్శన మెరిసిన నారీశక్తి కవాతు

వివరాలు 2లో..

## హుస్సేన్ సాగర్ లో అగ్నిప్రమాదం



- భారత మాతకు మహా హారతి కార్యక్రమంలో అపశ్రుతి
- బాణసంచా పేలడంతో పడవలకు మంటలు
- ముగ్గురికి గాయాలు

వివరాలు 2లో..

## రాజ్ భవన్ లో ఎట్ హోం...
## హాజరైన చంద్రబాబు, పవన్, లోకేశ్...

- రిపబ్లిక్ డే వేడుకల అనంతరం విజయవాడలో ఎట్ హోం కార్యక్రమం
- హాజరైన కూటమి ప్రభుత్వ పెద్దలు, ఉన్నతాధికారులు, న్యాయమూర్తులు
- అతిథులకు అల్పాహార విందు ఇచ్చిన గవర్నర్ అబ్దుల్ నజీర్

రిపబ్లిక్ డే వేడుకలు ముగిసిన అనంతరం, విజయవాడ రాజ్ భవన్ లో ఎట్ హోం కార్యక్రమం నిర్వహించారు. గవర్నర్ అబ్దుల్ నజీర్ ఆధ్వర్యంలో ఏర్పాటైన ఈ కార్యక్రమానికి కూటమి ప్రభుత్వ ప్రముఖులు, ప్రభుత్వ ఉన్నతాధికారులు, న్యాయమూర్తులు తదితరులు హాజరయ్యారు. ముఖ్యమంత్రి చంద్రబాబు తన అర్ధాంగి

వివరాలు 2లో..



## పరేడ్ గ్రౌండ్స్‌లో...
# గణతంత్ర వేడుకలు



### జెండా ఆవిష్కరించిన గవర్నర్

- 25 లక్షల మందికిపైగా రైతులకు రుణమాఫీ
- గవర్నర్ జిష్ణుదేవ్ వర్మకీలక వ్యాఖ్యలు
- పరేడ్ గ్రౌండ్స్లో ఘనంగా రిపబ్లిక్ డే వేడుకలు
- పాల్గొన్న సీఎం రేవంత్రెడ్డి, మంత్రులు, ఎమ్మెల్యేలు

వివరాలు 2లో..

### ఘోర రోడ్డు ప్రమాదం...
## అదుపుతప్పి ఆటోలపై పడిన కంటైనర్..
# ఏడుగురు మృతి




వరంగల్ జిల్లాలో ఘోర రోడ్డు ప్రమాదం జరిగింది. మామునూరు పీఎస్ సమీపంలో రైలు పట్టాల లోడ్ తో వస్తున్న కంటైనర్ అదుపుతప్పి ఎదురుగా వస్తున్న ఆటోలపై పడింది. ఈ ప్రమాదంలో ఐదుగురు స్పాట్ లోనే చనిపోగా..ఇద్దరు

వివరాలు 2లో..

## రిపబ్లిక్ డే పరేడ్ లో ఏపీ శకటం కాన్సెప్ట్ ఇదే!

- ఢిల్లీలోని కర్తవ్య పథ్ లో రిపబ్లిక్ డే వేడుకలు
- ఏటికొప్పాక బొమ్మలు కాన్సెప్ట్ తో ఏపీ శకటం
- అందరి దృష్టిని ఆకర్షించిన ఏపీ శకటం

భారత రిపబ్లిక్ డే (జనవరి 26) సందర్భంగా దేశ రాజధాని ఢిల్లీలోని కర్తవ్య పథ్ లో నిర్వహించిన పరేడ్ కార్యక్రమం దేశ సమగ్రతను, సత్తాను, సాంస్కృతిక వైవిధ్యాన్ని, రక్షణ రంగ పాటవాన్ని చాటేలా అత్యంత ఘనంగా సాగింది. ఈ రిపబ్లిక్ డే పరేడ్ లో వివిధ రాష్ట్రాల శకటాలు అందరినీ అలరించాయి. ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం నుంచి కూడా శకటం ఈ పరేడ్ లో పాల్గొంది. ఏపీ శకటాన్ని ప్రఖ్యాత ఏటికొప్పాక లక్క బొమ్మల కాన్సెప్ట్ తో రూపొందించారు. ఎటు చూసినా నునుపుగా ఉండేలా తయారు చేసే



వివరాలు 2లో..

# పరేడ్ గ్రౌండ్స్‌లో గణతంత్ర వేడుకలు..

తెలంగాణవ్యాప్తంగా గణతంత్ర వేడుకలు ఘనంగా జరుగుతున్నాయి. సికింద్రాబాద్ పరేడ్‌గ్రౌండ్స్‌లో జాతీయ జెండాను గవర్నర్ జిష్ణుదేవ్ వర్మ ఆవిష్కరించారు. అనంతరం పోలీసుల నుంచి గౌరవ వందనం స్వీకరించారు. ఈ కార్యక్రమానికి సీఎం రేవంత్‌రెడ్డి, మంత్రులు, ఎమ్మెల్యేలు ఉన్నతాధికారులు హాజరయ్యారు. ఈ సందర్భంగా గవర్నర్ ప్రసంగించారు.

**"వ్యవసాయం రాష్ట్ర ఆర్థిక రంగానికి వెన్నెముక.**

25 లక్షల మందికిపైగా రైతుల రుణమాఫీ చేశాం. ప్రజాప్రభుత్వం కర్షకులకు రైతు భరోసా అందిస్తోంది. వ్యవసాయ కూలీలకు ఇందిరమ్మ ఆత్మీయ భరోసా ఇవ్వనున్నాం. సన్నరకం బియ్యానికి బోనస్ అందించాం. 2024 వానా కాలంలో 1.59 కోట్ల టన్నుల ధాన్యం ఉత్పత్తి చేశాం. ఉచిత బస్సు రవాణాతో మహిళలకు రూ.4,500 కోట్లు ఆదా అయ్యింది. 50 లక్షల పేద కుటుంబాలకు గృహజ్యోతి అందిస్తున్నాం. యువత సాధికారత కోసం యంగ్‌ఇండియా స్కిల్ వర్సిటీ ఏర్పాటు చేశాం. ప్రజాప్రభుత్వం తెలంగాణ సంస్కృతికి పెద్దపీట వేస్తోంది. అందెశ్రీ రాసిన జయజయహే గీతాన్ని రాష్ట్ర గీతంగా ప్రకటించాం" అని గవర్నర్ వెల్లడించారు.

**అభివృద్ధి ఎజెండాలో మహిళలే కీలకం**

తెలంగాణ అభివృద్ధి ఎజెండాలో మహిళలే కీలకమని గవర్నర్ తెలిపారు. ఉచిత బస్సు రవాణాతో మహిళలకు రూ.4,500 కోట్లు ఆదా అయ్యాయని చెప్పారు. యువత భవిష్యత్తుకు రాష్ట్ర ప్రభుత్వం బాటలు వేస్తోందన్నారు. ప్రభుత్వం చేపట్టిన పారదర్శకమైన రిక్రూట్మెంట్ డ్రైవ్ల ద్వారా వేలాది మంది యువతకు ఉపాధి అవకా శాలను పునరుద్ధరించేందుకు ప్రభుత్వం కట్టుబడి ఉందన్నారు.

**ప్రభుత్వ నిరం తర**

ప్రయత్నాల కారణంగా కృష్ణా వాటర్ ట్రైబ్యునల్- 2 ఇటీవల ఇచ్చిన తీర్పు ఫలితంగా కృష్ణా నదీ జలాల్లో తెలంగాణకు తగిన వాటాను పొందడానికి

ఆస్కారం ఏర్పడిందన్నారు. భారత రాజ్యాంగం కేవలం చట్టపరమైన పత్రం మాత్రమే కాదు.. మన ప్రజాస్వామ్యాన్ని తీర్చిదిద్దిన మార్గదర్శి.. అని డాక్టర్ బీఆర్ అంబేద్కర్ వ్యాఖ్యలను గవర్నర్ గుర్తు చేశారు.

# ప్రజల ఆకాంక్షలు నెరవేర్చడానికి కృషి చేస్తున్నాం

నారాయణపేట: తెలంగాణ ప్రజల ఆకాంక్షలు నెరవేర్చడానికి నిరంతరం కృషి చేస్తున్నామని రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి అన్నారు. ప్రజాపాలనలో మరో ముందడుగు వేస్తూ ఆదివారం నాలుగు సంక్షేమ పథకాలను ఆయన ప్రారంభించారు. కోస్గి మండలం చంద్రవంచలో జరిగిన కార్యక్రమంలో రైతు భరోసా, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా, ఇందిరమ్మ ఇళ్లు, కొత్తరేషన్‌కార్డుల పంపిణీ పథకాలను ప్రారంభిస్తూ లబ్ధిదారులకు చెక్కులు అందజేశారు. మొత్తం 734 మందికి రైతు భరోసా చెక్కులు, ఇందిరమ్మ ఇళ్ల పథకానికి రూ.11.80 కోట్ల విలువైన చెక్కులు పంపిణీ చేశారు.

ఈ సందర్భంగా రేవంత్‌రెడ్డి మాట్లాడుతూ.. "రాష్ట్రాన్ని చుట్టుముట్టిన సమస్యలను ఒక్కొక్కటిగా పరిష్కరిస్తున్నాం. ఇచ్చిన గ్యారంటీలను అమలు చేస్తూ ముందుకు వెళ్తున్నాం. ఎంతోమంది పేదలు కొత్త రేషన్‌కార్డుల కోసం చూస్తున్నారు. రైతు కూలీలు ప్రభుత్వ అండ కోరుకుంటున్నారు. పదేళ్ల తర్వాత ఇందిరమ్మ ఇళ్ల కార్యక్రమం ప్రారంభిస్తున్నాం. భూమికి విత్తనానికి ఉన్న అనుబంధం.. రైతుకు కాంగ్రెస్‌కూ మధ్య ఉంది. రైతులకు ఉచిత కరెంట్‌ను ఇచ్చే పథకాన్ని మొదట అమలు చేసింది.. దేశమంతట రైతులకు రుణమాఫీ చేసింది కూడా కాంగ్రెస్ ప్రభుత్వమే"

"అప్పట్లో ప్రధాని మన్మోహన్‌సింగ్ ఒక్క సంతకంతో దేశమంతా రుణమాఫీ చేశారు. ఇప్పుడు రైతులకు ఒకే విడతలో రూ.2లక్షల వరకూ రుణమాఫీ చేశాం. ఇలా రుణమాఫీ చేసిన రాష్ట్రం మరొకటి లేదు. దాదాపు 25 లక్షల మంది రైతుల ఖాతాల్లో రూ.21 వేల కోట్లు వేశాం. సాగు ఖర్చులు పెరిగాయని రైతు భరోసా నిధులు పెంచాం. ఏడాదికి ఎకరాకు రూ.12వేలు చొప్పున ఇస్తున్నాం. ఇవాళ ఆదివారం కాబట్టి, రైతు భరోసా డబ్బులు జమకావు. అర్ధరాత్రి 12 దాటగానే రైతుల ఖాతాల్లో డబ్బులు జమఅవుతాయి. భూమిలేని వారిని కూడా ఆదుకోవాలని గతంలో కూలీలు అడిగారు. భూమిలేని వ్యవసాయ కూలీలను ఆదుకునేందుకు ఇందిరమ్మ ఆత్మీయ భరోసా తీసుకువచ్చాం. ఈ పథకం కింద రూ.12వేలు ఇస్తున్నాం. గడిచిన పదేళ్లలో పేదలకు ప్రభుత్వ ఇళ్లు రాలేదు. గ్రామాల్లో ఎవరికైనా రెండు పడకల గది ఇల్లు వచ్చిందా? పేదలు ఇల్లు నిర్మించుకుంటే రూ.5లక్షల ఆర్థిక సాయం చేస్తున్నాం. గత ప్రభుత్వం పదేళ్ల పాటు రేషన్‌కార్డులు ఇవ్వలేదు. రేషన్‌కార్డు ఉన్న పేదలకు త్వరలోనే సన్నబియ్యం ఇస్తాం. గ్రామ సభల ద్వారా రేషన్‌కార్డులకు దరఖాస్తులు స్వీకరించాం. అధికారులను గ్రామాలకు పంపిస్తున్నాం. గతంలో ఏదైనా కావాలంటే, ఎవరైనా ఫామ్‌హౌస్‌కు వెళ్లాల్సిన పరిస్థితి. ఇప్పుడు ప్రజల దగ్గరకే ఎమ్మెల్యేలు, అధికారులు వస్తున్నారు. గ్రామాల్లో ప్రజల సమక్షంలో లబ్ధిదారులను ఎంపిక చేస్తున్నాం. ప్రభుత్వమే ప్రజల వద్దకు వచ్చి దరఖాస్తులు తీసుకుంటోంది"

"ప్రజా ప్రభుత్వం ప్రజలకు జవాబుదారీగా ఉంటుంది. కాంగ్రెస్ పార్టీ మాట ఇస్తే.. ఎప్పటికీ వెనక్కి తగ్గదు. తెలంగాణ ఇస్తామని సోనియాగాంధీ చెప్పారు.. ఇచ్చారు. పదేళ్లు అధికారంలో ఉండి.. పాలమూరు ప్రాజెక్టులు పూర్తి చేయలేదు. రూ.లక్ష కోట్లు పెట్టి కట్టిన కాళేశ్వరం మూడేళ్లకే కూలింది. కాళేశ్వరం కూలిపోయినా.. ఈ ఏడాది సాగు విస్తీర్ణం పెరిగింది. ప్రతిపక్ష నాయకుడు సభకు రాని దుస్థితి. దీన్ని ఏమనాలి? ప్రతిపక్ష నేతగా బాధ్యత నిర్వర్తించనప్పుడు ఆ పదవి ఎందుకు? మనం ఎన్నుకున్న సర్పంచ్ గ్రామంలో లేకుంటే ఎలా ఉంటుంది? ప్రాజెక్టుల కోసం భూసేకరణ చేస్తే.. ప్రజలను రెచ్చగొడుతున్నారు. మన ప్రజలకు ఉపాధి కోసం పరిశ్రమలు తేవాలని భావించాను. మాయమాటలు చెప్పి ప్రజలను రెచ్చగొట్టి పరిశ్రమలు అడ్డుకున్నారు. నా సోదరులు ప్రజా సేవ చేస్తుంటే, ఏ పదవి ఉందని ప్రశ్నిస్తున్నారు. కేసీఆర్ కుటుంబంలా మా ఇంట్లో అందరూ పదవులు పొందలేదు. సోదరులు, బంధువులు, అందరికీ పదవులు ఇస్తేనే.. మంచిదా? కుటుంబమంతటికీ పదవులు ఇచ్చి దోపిడీ చేసే వ్యక్తిని కాదు" అని రేవంత్‌రెడ్డి తీవ్రస్థాయిలో ధ్వజమెత్తారు.

నారాయణపేట జిల్లా కోస్గిలో ఏర్పాటు చేసిన సభలో తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రసంగించారు. ప్రతిపక్ష నేత సభకు రాని దుస్థితిని ఏమనాలి? విపక్ష నేతగా బాధ్యత నిర్వరించనప్పుడు ఆ పదవి ఎందుకు? మనం ఎన్నుకున్న సర్పంచి గ్రామంలో లేకుంటే ఎలా ఉంటుంది? అంటూ కేసీఆర్ పై ధ్వజమెత్తారు. పదేళ్లు అధికారంలో ఉండి ప్రజలకు మేలు చేయకపోగా... మేం ప్రాజెక్టుల కోసం భూసేకరణ చేస్తే ప్రజలను రెచ్చగొడుతున్నారని మండిపడ్డారు.

"మన ప్రజలకు ఉపాధి కల్పించేందుకు పరిశ్రమలు తీసుకురావాలని ప్రయత్నించాను. కానీ, మాయమాటలు చెప్పి ప్రజలను రెచ్చగొట్టి పరిశ్రమలు అడ్డుకున్నారు. నా సోదరుడు ప్రజా సేవ చేస్తుంటే ఓర్వలేకపోతున్నారు... ఏం పదవి ఉందని ప్రశ్నిస్తున్నారు. కేసీఆర్ కుటుంబం లాగా... సోదరులు, బంధువులు అందరికీ పదవులు ఇస్తేనే మంచిదా? కేసీఆర్ లాగా కుటుంబంలో అందరికీ పదవులు ఇచ్చి దోపిడీ చేసే వ్యక్తిని కాదు నేను.

కేసీఆర్ కుమార్తె ఎన్నికల్లో ఓడిపోతే వెంటనే ఎమ్మెల్సీ చేశారు" అని విమర్శనాస్త్రాలు సంధించారు.

గత బీఆర్ఎస్ ప్రభుత్వం పదేళ్లు అధికారంలో ఉన్నప్పటికీ రేషన్ కార్డులు ఇవ్వలేదని మండిపడ్డారు. అర్హులైన వారందరికీ తాము రేషన్ కార్డులు ఇస్తామని వెల్లడించారు. రేషన్ కార్డు ఉన్న పేదలకు త్వరలోనే సన్న బియ్యం పంపిణీ చేస్తామని తెలిపారు. "గ్రామ సభల ద్వారా కొత్త రేషన్ కార్డులకు దరఖాస్తులు స్వీకరించాం. గతంలో ఏదైనా కావాలంటే ఎవరైనా ఫాంహౌస్ కు వెళ్లాల్సిన పరిస్థితి ఉండేది. ఇప్పుడు ప్రజల వద్దకే పాలన వచ్చింది. ఎమ్మెల్యేలు, అధికారుల ప్రజల వద్దకే వెళుతున్నారు. గ్రామాల్లో ప్రజల సమక్షంలోనే లబ్ధిదారుల ఎంపిక జరుగుతోంది. ప్రభుత్వమే ప్రజల దగ్గరికి వచ్చి దరఖాస్తులు తీసుకుంటోంది. పేదలంతా ఎక్కడున్నా రేషన్ కార్డు తీసుకోవాలి. మా ప్రజా ప్రభుత్వం ప్రజలకు జవాబుదారీగా ఉంటుంది. కాంగ్రెస్ పార్టీ మాట ఇస్తే ఎప్పటికీ వెనుకంజ వేయదు. నాడు తెలంగాణ ఇస్తామని సోనియా గాంధీ చెప్పారు... ఇచ్చారు. పదేళ్ల పాటు అధికారంలో ఉన్న బీఆర్ఎస్... పాలమూరు ప్రాజెక్టులు పూర్తిచేయలేకపోయింది. లక్ష కోట్లతో కట్టిన కాళేశ్వరం మూడేళ్లకే కూలింది. కాళేశ్వరం కూలిపోయినా, ఈ ఏడాది సాగు విస్తీర్ణం పెరిగింది" అని వివరించారు.

# దిల్లీలో ఘనంగా గణతంత్ర వేడుకలు..

దిల్లీ: గణతంత్ర వేడుకల సందర్భంగా దిల్లీలోని కర్తవ్యపథ్‌లో రాష్ట్రపతి ద్రౌపదీ ముర్ము జాతీయ జెండాను ఆవిష్కరించారు. సైనిక బలగాల నుంచి గౌరవ వందనం స్వీకరించారు. ఇండోనేసియా అధ్యక్షుడు ప్రబోవో సుబియాంతో ముఖ్య అతిథిగా హాజరయ్యారు. త్రివిధ దళాలు సంయుక్తంగా ఒక శకటాన్ని తీసుకురావడం ఈసారి ప్రత్యేకత. వేడుకల్లో ప్రధాని నరేంద్ర మోదీ ఉపరాష్ట్రపతి జగదీప్ ధన్‌ఖడ్, కేంద్ర మంత్రులు తదితరులు పాల్గొన్నారు

'స్వర్ణిమ్ భారత్, విరాసత్ ఔర్ వికాస్' అనే ఇతివృత్తంతో ఈసారి కవాతులో పాల్గొనే శకటాలకు రూపకల్పన చేశారు. బ్రహ్మోస్, ఆకాశ్ క్షిపణులు, పినాక మల్టీబ్యారెల్ రాకెట్ ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయి. కర్తవ్య పథ్‌పై హెలికాప్టర్లు పూల వర్షం కురిపించాయి. రాష్ట్రపతి భవన్ నుంచి ఎర్రకోట వరకు 9 కిలోమీటర్ల మేర రిపబ్లిక్ డే పరేడ్ ఏర్పాటు చేశారు. రాష్ట్రాలు, యూటీలు, కేంద్ర శాఖలకు చెందిన 31 శకటాలను ప్రదర్శిస్తున్నారు.

**గణతంత్ర వేడుకలు.. ఆకర్షించిన ప్రధాని తలపాగా..**

దిల్లీ: దేశ ప్రజలు 76వ గణతంత్ర వేడుకలను ఘనంగా నిర్వహిస్తున్నారు. దేశ రాజధాని దిల్లీలోని కర్తవ్యపథ్‌లో రాష్ట్రపతి ద్రౌపదీ ముర్ము జాతీయ జెండాను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో ప్రధాని నరేంద్ర మోదీ ధరించిన తలపాగా ) అందరి దృష్టిని ఆకర్షించింది. ఎరుపు, పసుపు కలగలిసిన వర్ణంతో ప్రత్యేకంగా ఉంది. రాజస్థాన్ సంస్కృతికి ప్రతీకగా ఆయన 'సఫా'ను ధరించారు. ఏటా స్వాతంత్ర్య, గణతంత్ర వేడుకలకు ప్రధాని మోదీ విభిన్నమైన తలపాగాలు ధరించి హాజరవుతారు. దేశంలోని వివిధ ప్రాంతాల సంస్కృతిని ప్రతిబింబించేలా ఆయన జాగ్రత్త తీసుకొంటారు. 2024 గణతంత్ర వేడుకల్లో కుంకుమ, గులాబీ, తెలుపు, పసుపు రంగులతో కూడినది మోదీ ధరించారు. ఇది గుజరాత్ సంస్కృతికి అద్దంపట్టింది. 2023లో మహారాష్ట్రకు చెందిన 'ఫెటా'.. 2022లో రిపబ్లిక్‌డే వేడుకల్లో ఉత్తరాఖండ్‌కు చెందిన టోపీని ధరించారు. 2021లో గుజరాత్‌లోని జామ్‌నగర్ సంస్కృతిని ప్రతిబింబించే 'హలారీ పగ్డీ' ప్రత్యేక ఆకర్షణగా మారింది. ఇది సాంస్కృతిక వారసత్వ ప్రాముఖ్యాన్ని మాత్రమే కాకుండా.. ప్రాంతీయ హస్తకళల నైపుణ్యాన్ని కూడా తెలియజేస్తుంది. 2020లో గణతంత్ర వేడుకల్లో కుంకుమ రంగులోని 'బంధేజ్' తలపాగాను ధరించారు. ఇది రాజస్థాన్, గుజరాత్ ప్రాంతాల సంస్కృతిని ప్రతిబింబించింది.

# సీఎం చంద్రబాబు వినూత్న ప్రెస్ మీట్.. ఏఐతో లైవ్ కవరేజీ

- టెక్నాలజీ వాడకంలో సీఎం చంద్రబాబు ఎల్లప్పుడూ ముందంజలోనే
- ఉండవల్లి నివాసంలో ఏఐ కెమెరాలతో ఏర్పాట్లు
- సొంత ఖర్చుతో ఏర్పాట్లు చేయించిన మంత్రి నారా లోకేశ్



అత్యాధునిక సాంకేతికత వినియోగంలో ఎల్లప్పుడూ ముందుండే ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి చంద్రబాబు తాజాగా మరో కొత్త ఒరవడికి శ్రీకారం చుట్టారు. తొలిసారి కెమెరామెన్లు, వీడియోగ్రాఫర్లు లేకుండానే ఏఐ వ్యవస్థతో ప్రెస్ మీట్ నిర్వహించారు. కృత్రిమ మేధ సాయంతో ప్రెస్ మీట్‌ను లైవ్ కవరేజీ అందించారు. దీనికోసం ఉండవల్లిలోని తన నివాసంలో ఏఐ వ్యవస్థను ఏర్పాటు చేశారు. ముఖ్యమంత్రి క్యాంపు కార్యాలయం కావడంతో ప్రభుత్వ నిధులతో ఏర్పాటు చేసే అవకాశం ఉన్నప్పటికీ మంత్రి నారా లోకేశ్ అంగీకరించలేదు. సొంత నిధులు వెచ్చించి లోకేశ్ స్వయంగా ఈ ఏర్పాట్లు చేయించారు. సమావేశ మందిరంలో నాలుగు కెమెరాలతో మల్టీవీడియో కెమెరా వ్యవస్థను ఏర్పాటు చేశారు. హాల్ లోకి ఎంటరైన సీఎం చంద్రబాబు.. ఇందులోని ఓ కెమెరాకు సూచనలు ఇవ్వడంతో లైవ్ ప్రారంభమైంది. చంద్రబాబు దావోస్ పర్యటన విశేషాలు చెబుతుండగా.. సీఎంను కేంద్రంగా చేసుకుని, ఆయన సెంటర్ ఫ్రేమ్ లో ఉండేలా సర్దుబాట్లు చేసుకుంటూ ఏఐ వ్యవస్థ వీడియో ఔట్‌పుట్ ఇచ్చింది. కాగా, ప్రెస్ మీట్ లైవ్ కవరేజీకి దాదాపు 8 మంది కెమెరామన్లు, సిబ్బంది అవసరం.. అయితే, ఏఐ వ్యవస్థ ద్వారా ఒక్కరితోనే ఈ పనంతా చక్కబెట్టవచ్చు. దీంతో ప్రెస్ మీట్ జరుగుతున్న హాల్ లో వీడియోగ్రాఫర్ల హడావుడి, అనవసర గందరగోళం తప్పుతుంది.

## 'తడి బట్టలతోని ఇద్దరం కురుమూర్తి గుడికి పోదాం, వస్తవా రేవంత్ రెడ్డి?'

- మొదటి పేజి తరువాయి

బీఆర్ఎస్ పార్టీ పట్టించుకోలేదని రేవంత్ రెడ్డి అబద్ధాలు మాట్లాడుతున్నాడని హరీశ్ రావు మండిపడ్డారు. 20 ఏళ్లలో కాంగ్రెస్, టీడీపీలు కల్వకుర్తి, నెట్టంపాడు, కోయిల్ సాగర్ ప్రాజెక్టులను పెండింగ్‌లో పెట్టి 26 వేల ఎకరాలకు మాత్రమే నీళ్లిచ్చారని ఆయన చెప్పుకొచ్చారు. కేసీఆర్ ముఖ్యమంత్రి అయ్యాక, నీళ్ల మంత్రిగా తాను బాధ్యతలు చేపట్టాక మహబూబ్ నగర్ జిల్లాలో ప్రాజెక్టులు దగ్గరే పడుకొని కష్టపడి 6 లక్షలకు పైగా ఎకరాలకు నీళ్లిచ్చామని హరీష్ రావు చెప్పారు. మహబూబ్ నగర్ జిల్లాకు అన్యాయం చేసింది తెలుగుదేశం, కాంగ్రెస్ పార్టీలని ఆయన ఆరోపించారు. మహబూబ్ నగర్ జిల్లాలోని పొలాల్లో కృష్ణా జలాలు పారించింది కేసీఆర్ , బీఆర్ఎస్ పార్టీ అని ఆయన మీడియాకు వివరించారు. ఎంత సేపు ప్రతిపక్షాలను తిట్టుడు.. కేసీఆర్‌ను తిట్టుడు తప్ప రేవంత్ రెడ్డికి పాలన చాత కాదని, అప్పుడేమో దేవుళ్ల మీద ఒట్టు పెట్టి ముక్కోటి దేవుళ్లను మోసం చేసిండని హరీశ్ రావు ధ్వజమెత్తారు. ఈ రోజేమో గణతంత్ర దినోత్సవం సాక్షిగా అందరికీ సంక్షేమ పథకాలు ఇస్తానని చెప్పి మళ్ళీ కొందరికే అని గణతంత్ర దినోత్సవం రోజున అంబేద్కర్‌ను కూడా రేవంత్ రెడ్డి మోసం చేసిండని ఆయన విమర్శించారు.

## ఘోర రోడ్డు ప్రమాదం... అదుపుతప్పి ఆటోలపై పడిన కంటైనర్.. ఏడుగురు మృతి

- మొదటి పేజి తరువాయి

ఆస్పత్రికి తీసుకెళ్తుండగా మృతి చెందారు. మరి కొంత మందికి తీవ్ర గాయాలయ్యాయి. ఘటనా స్థలానికి వచ్చిన అధికారులు,పోలీసులు క్షతగాత్రులను సమీప ఆస్పత్రికి తరలించారు. ఇంకా మృతుల సంఖ్య పెరిగే అవకాశం ఉందని సమాచారం అందుతోంది. లారీ ఖమ్మం నుంచి వరంగల్ వెళ్తోంది..ఆటో కూడా వరంగల్ వెళ్తుండగా మామునూరు బెటాలియన్ సమీపంలో ఈ ఘటన జరిగింది. ప్రమాదం జరిగిన సమయంలో లారీ డ్రైవర్ మద్యం మత్తులో ఉన్నట్టు తెలుస్తోంది. లారీ డ్రైవర్ ను పోలీసులు అదుపులోకి తీసుకొని పోలీస్ స్టేషన్ కు తరలించారు. ఈ ప్రమాదంతో వరంగల్ ఖమ్మం జాతీయ రహదారిపై రోడ్డుకిరువైపులా కిలోమీటర్ మేర ట్రాఫిక్ జామ్

అయ్యింది. రోడ్డుపై పడ్డ రైలు పట్టాలను పోలీసులు తొలగిస్తున్నారు. మృతులంతా కూలి పనులు చేసుకునే వాళ్లుగా పోలీసులు చెబుతున్నారు. కొన్ని మృతదేహాలను గుర్తుపట్టడం కష్టంగా మారింది. కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు పోలీసులు.

## హుస్సేన్ సాగర్ లో అగ్నిప్రమాదం

- మొదటి పేజి తరువాయి

హైదరాబాదులోని హుస్సేన్ సాగర్ లో అగ్నిప్ర మాదం సంభవించింది. బాణసంచా పేలడంతో రెండు పడవల్లో మంటలు చెలరేగా యి. ఈ ప్రమా దంలో ముగ్గురికి గాయాలయ్యాయి. నలుగురు సురక్షితంగా బయటపడ్డారు. రిపబ్లిక్ డే సందర్భం గా భారత మాతకు మహా హారతి పేరిట హుస్సేన్ సాగర్ లో ప్రత్యేక కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి గవర్నర్ జిష్ణుదేవ్ వర్మతో పాటు కేంద్రమంత్రి కిషన్ రెడ్డి, ఇతర ప్రముఖులు కూడా హాజరయ్యారు. ఈ కార్యక్రమంలో భాగంగా... హుస్సేన్ సాగర్ మధ్యలో నీటి మీద బాణసంచాతో ఓ ప్రదర్శన నిర్వహించాలని భావించారు. రెండు బోట్లలో పెద్ద ఎత్తున బాణసంచా ఉంచి హుస్సేన్ సాగర్ మధ్యకు తరలించారు. అయితే, బాణసంచా కాల్చే సమయంలో అగ్నిప్రమాదం జరిగింది. రెండు పడవలు మంటల్లో చిక్కుకున్నాయి. ఆ సమయంలో పడవల్లో ఏడుగురు ఉన్నారు. రెండు పడవల్లో ఒక బోటు పూర్తిగా దగ్ధమైనట్టు తెలుస్తోంది.

## నేడు (జనవరి 27 ) నుంచి అకౌంట్లో రైతు భరోసా డబ్బులు..

- మొదటి పేజి తరువాయి

మేలు కలుగుతుందని అన్నారు. తమ హయాంలో నియోజకవర్గానికి 3వేల 500 ఇండ్లు ఇవ్వబోతున్నామని అన్నారు సీఎం రేవంత్.ప్రతి పేదవాడికి సొంతింటి కలను నెరవేరుస్తామని.. రేషన్ కార్డు లేని ప్రతి కుటుంబానికి రేషన్ కార్డు ఇస్తామని అన్నారు. తమ ప్రభుత్వంలో ప్రజలే రాజులు, ప్రజలే పాలకులని అన్నారు. ఇవి అద్భుతమైన 4 సంక్షేమ పథకాలని అన్నారు. ఇచ్చిన ప్రతి హామీని నెరవేర్చేందుకు శ్రమిస్తున్నామని అన్నారు సీఎం రేవంత్ రెడ్డి.

## రిపబ్లిక్ డే పరేడ్ లో ఏపీ శకటం కాన్సెప్ట్ ఇదే!

- మొదటి పేజి తరువాయి

ఈ లక్క బొమ్మలు సృజనాత్మకతకు మారుపేరులా నిలుస్తాయి. ప్రధాని నరేంద్ర మోదీ కూడా వివిధ సందర్భాల్లో ఏటికొప్పాక బొమ్మల విశిష్టతను కొనియాడారు. దేశ విదేశాల్లో ఎంతో ఖ్యాతి పొందిన ఈ బొమ్మలే కాన్సెప్ట్‌గా నేడు ఏపీ శకటం రిపబ్లిక్ డే వేడుకల్లో అందరి దృష్టిని ఆకర్షించింది. ఏపీ శకటం ముందు భాగంలో వినాయకుడి బొమ్మ, వెనుకభాగంలో వెంకటేశ్వరస్వామి బొమ్మలు ఏర్పాటు చేశారు. బొమ్మలు బొమ్మలు... ఏటికొప్పాక బొమ్మలు అంటూ

సాగే గీతానికి కొందరు కళాకారులు నర్తిస్తుండగా, ఏపీ శకటం ముందుకు సాగిపోయింది.

## రాజ్ భవన్ లో ఎట్ హోం... హాజరైన చంద్రబాబు, పవన్, లోకేశ్...

- మొదటి పేజి తరువాయి

నారా భువనేశ్వరితో కలిసి ఈ కార్యక్రమానికి విచ్చేశారు. డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్, మంత్రులు నారా లోకేశ్, పయ్యావుల కేశవ్, అచ్చెన్నాయుడు, నారాయణ, కొలుసు పార్థసారథి, నాదెండ్ల మనోహర్, సత్యకుమార్, సవిత, అసెంబ్లీ డిప్యూటీ స్పీకర్ రఘురామకృష్ణరాజు, ఎమ్మెల్యేలు, ఏపీ హైకోర్టు సీజే, జడ్జిలు, సీఎస్, డీజీపీ, పలువురు ఐఏఎస్, ఐపీఎస్ అధికారులు హాజరయ్యారు. ఎట్ హోం సందర్భంగా గవర్నర్... అతిథులకు అల్పాహార విందు ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమం ఆద్యంతం ఉల్లాసభరితంగా సాగింది.

## వడియారం ప్రాథమిక పాఠశాలలో దాతను సన్మానించిన ఉపాధ్యాయులు



**జనవరి 26 (సీ కే న్యూస్) చేగుంట** చేగుంట మండలం వడియారం ప్రాథమిక పాఠశాలలో బహుమతులు అందించిన దాతను సన్మానించడం జరిగింది. గణతంత్ర దినోత్సవం సందర్భంగా ప్రాథమిక పాఠశాలలో నిర్వహించిన ఆటల పోటీల విజేతలకు స్థానిక యువకుడు బొల్లి సూర్యప్రకాష్ బహుమతులు అందించినందుకు గాను ప్రధానోపాధ్యాయులు సిద్ధిరాములు శాలువాతో సన్మానించారు. గ్రామస్తులు తమ వంతు సహకారం అందించి పాఠశాల అభివృద్ధికి తోడ్పడాలని పేర్కొన్నారు.
ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు వసంత, అమరేశ్వరి, అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీ అధ్యక్షురాలు సిద్దమ్మ మరియు విద్యార్థులు పాల్గొన్నారు.

## గణతంత్ర దినోత్సవ వేడుకలు ఘనంగా పొల్లంపల్లిలో



**జనవరి 26 ( సీ కే న్యూస్ ) చేగుంట** మెదక్ జిల్లా చేగుంట మండలం పొలంపల్లిలో గ్రామ సచివాలయం లో కార్యదర్శి, స్రవంతి, ఆధ్వర్యంలో మరియు ప్రభుత్వం ప్రాథమిక పాఠశాల ఉపాధ్యాయులు శ్రీనివాస్, మరియు అంగన్వాడి కేంద్రంలో అంగన్వాడీ టీచర్ మమత, ఆధ్వర్యంలో మరియు స్నేహ యూత్ ఆధ్వర్యంలో 76వ గణతంత్ర దినోత్సవ వేడుకలు ఘనంగా జరిగాయి ఈ సందర్భంగా యూఎస్ అగ్రి సీడ్స్ వారు విద్యార్థులకు బహుమతులు అందించారు ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు శ్రీనివాస్, శ్రీకాంత్,గ్రామ సెక్రటరీ స్రవంతి, అంగన్ వాడీ టీచర్ మమత, ఆశ వర్కర్ లక్ష్మి, ఆయమ్మ రజిత,శామల స్నేహ యూత్ అధ్యక్షులు, ఏ శ్రీనివాస్ వివిధ పార్టీల నాయకులు వెన్నలి సత్యం, కావేరి సీడ్ ఆర్గనైజర్ చంద్రం, గణేష్ , శివకుమార్, యూఎస్ అగ్రి సీడ్ గణేష్, పాఠశాల ఏఏపీసీ చైర్మన్ శివలక్ష్మి, యువజన సంఘాలు, బాలకృష్ణ, నర్సింలు, శ్రీకాంత్,రామలింగం, సురేష్, నాగరాజు, చారి, వాటర్ మెన్ సత్తయ్య, స్వామి, గ్రామ ప్రజలు తదితరులు పాల్గొనడం జరిగింది

## రావులపెంట వాసికి ఇంటింటా ఇన్నోవేషన్ అవార్డు



**వేములపల్లి సీకే న్యూస్ జనవరి 26**మండలంలోని రావులపెంట గ్రామానికి చెందిన కోట నవీన్ 2025 సంవత్సరానికి టిజీఐసీ అందించిన ఇంటింటా ఇన్నోవేషన్ అవార్డు పొందాడు ఈ సందర్భంగా ఆదివారం గ్రామస్తులు అభినందించి సన్మానించారు.తెలంగాణ ప్రభుత్వం టిజిఐసి ఆధ్వర్యంలో తెలంగాణ ఆవిష్కరణలను ప్రోత్సహిస్తూ ఇస్తున్న అవార్డు గ్రామానికి చెందిన వ్యక్తికి రావడం సంతోషమన్నారు.ఐదు లక్షల రూపాయల ఖర్చు గల డ్రోన్ స్ప్రేయర్ కు బదులుగా 50 వేల రూపాయలతో వ్యవసాయ డ్రోన్స్ స్ప్రేయర్ ను ఆవిష్కరించినట్లు తెలిపారు.ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి రామ్ రెడ్డి ,గ్రామస్తులు దొంతి రెడ్డి వెంకటరెడ్డి,శ్రీరామ్ రెడ్డి,సతీష్ రెడ్డి,ఎంఈఓ లక్ష్మణ్ నాయక్,తరి సైదులు తదితరులు పాల్గొన్నారు.

## రాజ్యాంగ హక్కు ను ఉపయోగించుకుని బహుజనులు రాజకీయాలు చేయాలి.

తడికల శివకుమార్ బిఎస్పీ జిల్లా ఇన్ చార్జ్.



**సీ కే న్యూస్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి, ( సాయి కౌశిక్),జనవరి 26,** బహుజన్ సమాజ్ పార్టీ చర్ల మండల కమిటీ ఆధ్వర్యంలో 76 వ గణతంత్ర దినోత్సవం కార్యక్రమం చర్ల మండల బిఎస్పీ కార్యాలయం నందు లో నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథి గా హాజరైన బిఎస్పీ జిల్లా ఇన్ చార్జ్ తడికల శివకుమార్. రాజ్యాంగ రూపశిల్పి, డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ చిత్రపటానికి పూల మాల వేసి ఘనంగా నివాళ్లు అర్పించారు. ఈ సందర్భంగా రాజ్యాంగ రచనలో అంబేద్కర్ నిర్వహించిన అమూల్యమైన భూమిక గూర్చి మాట్లాడుతూ వేల సంవత్సరాలుగా చదువు కు,భూమికి,ఆస్తికి,సామాజిక గౌరవానికి దూరం గా నెట్టబడిన ఎస్సి,ఎస్టి,బిసి,మతమైనారిటీ,అన్ని వర్గాలలోని మహిళలు,పేదలకు సమాన అవకాశాలు, సమాన గౌరవం కల్పించేందుకు ఎంతో శ్రమించి రెండు సంవత్సరాల పదకొండు నెలల పద్దెనిమిది రోజుల పాటు సుదీర్ఘ కాలం ఎంతో ప్రయాస కోర్చి సర్వమానవ సమానత్వ ,పంపంచ అతిపెద్ద ప్రజాసామ్య , రాజ్యాంగాన్ని రచించారు అని అన్నారు. రాజ్యాంగ చట్టం ప్రకారం లబించిన ఓటు హక్కు ను ఉపయోగించి బహుజన వర్గాల ప్రజలు రాజకీయాల లో రాణించాలని ,రాజ్యాధికారం సాదించి వారిపై ఉన్న వివక్షను,అణచివేత ను ,తొలగించుకోవాలని అదే బాబాసాహెబ్ అంబేద్కర్ స్వప్నం అని, బహుజనులు రాజ్యాధికారం సాగించి నప్పుడే అంబేద్కర్ గారికి ఘనమైన నివాళి ఇచ్చినట్లని అన్నారు. ఈ కార్యక్రమం లో చర్ల మండల ఇన్ చార్జ్ సామల ప్రవీణ్, చర్ల మండల ఉపాధ్యక్షుడు చెన్నం మోహన్ రావు,చర్ల మండల ప్రధాన కార్యదర్శి కొండా కౌశిక్ , తడికల హాస్యలక్ష్మి, శ్రీను తదితర బిఎస్పీ నాయకులు పాల్గొన్నారు.

# ఘనంగ ఘనతంత్ర దినోత్సవ వేడుకలు





**వేములపల్లి సీకే న్యూస్ జనవరి 26** వేములపల్లి మండల వ్యాప్తంగ ఆదివారం వివిధ కార్యాలయల ముందు 76వ ఘనతంత్ర దినోత్సవాన్ని ఘనంగ నిర్వహించుకున్నారు వేములపల్లి తహసీల్దార్ కార్యాలయం వద్ద తహసీల్దార్ పుష్పలత,మండల పరిషత్ కార్యాలయంవద్ద ఎంపీడీఓ శారదా దేవి, పోలీస్ స్టేషన్ ముందు ఎస్ఐ డి.వెంకటేశ్వర్లు,పీఏసీఎస్ కార్యాలయంలో సీఈఓ రవీందర్ రావు, ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో డాక్టర్ సుచరిత,అగ్రికల్చర్ ఆధ్వర్యంలో రైతు వేదికలో కిషోర్ నాయక్,అంబేద్కర్ యూత్ అధ్యక్షుదు పుట్టల అనిల్ అంబేద్కర్ కమిటీ కార్యాలయంలో జాతీయా జండా ఏగురవేసి మండల ప్రజలకు శుభాకాంక్షలు తెలియ జేశారు

# ‘ పాదెం’ జాతీయ పతాకావిష్కరణ...!!





◆భారత రాజ్యాంగం గొప్పది: పొదెం వీరయ్య, చైర్మన్, తెలంగాణ రాష్ట్ర అటవీ అభివృద్ధి కార్పొరేషన్.

**సీ కే న్యూస్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి, ( సాయి కౌశిక్),జనవరి 26,**76వ రిపబ్లిక్ డే ను పురస్కరించుకొని తెలంగాణ రాష్ట్ర అటవీ అభివృద్ధి కార్యాలయం బొటానికల్ గార్డెన్స్ లో (హైదరాబాద్) ఆదివారం తెలంగాణ రాష్ట్ర అటవీ అభివృద్ధి కార్పొరేషన్ చైర్మన్ పొదెం వీరయ్య జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు. ఈ సందర్భంగా చైర్మన్... ‘పొదెం’ వీరయ్య మాట్లాడుతూ...భారత రాజ్యాంగ నిర్మాణ కర్త డాక్టర్ బిఆర్ అంబేద్కర్ ఈ దేశానికీ చేసిన సేవలను గుర్తు చేశారు. భారతదేశాన్ని సర్వసత్తాక, సామ్యవాద, లౌకిక, ప్రజాస్వామ్య, గణతంత్ర దేశంగా తీర్చిదిద్దే... ప్రయత్నం చేసిన ఆయన దూర ఆలోచన అభినందనీయమన్నారు. భారత రాజ్యాంగ ఔన్నత్యాన్ని గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ ఏకో టూరిజం రంజిత్ నాయక్ , చీఫ్ జనరల్ మేనేజర్ వెంకటేశ్వర రెడ్డి, జనరల్ మేనేజర్ స్కైలాబ్స్, డివిజనల్ ప్లాంటేషన్ మేనేజర్స్, ఇతర శాఖ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# గణతంత్ర రాజ్యాన్ని కాపాడుకుందాం.





◆భిన్నత్వంలో ఏకత్వం సాధించుకునేందుకే రాజ్యాంగాన్ని రూపొందించుకున్నాం.
◆దేశంకోసం ప్రాణాలర్పించిన యోధుల వారసులు కమ్యూనిస్టులే.
◆లౌకిక వ్యవస్థను కాలరీస్తున్న మోడీ సర్కారుపై ఉద్యమిద్దాం.
◆సిపిఐ జిల్లా కార్యదర్శి ఎస్.కె.సాబీర్ పాషా.
◆సిపిఐ ఆధ్వర్యంలో రాజ్యాంగ పరిరక్షణ దినంగా గణతంత్ర దినోత్సవం.

**సీ కే న్యూస్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి, ( సాయి కౌశిక్),జనవరి 26,**కొత్తగూడెం : స్వపరిపాలన లక్ష్యంతో సాధించుకున్న స్వాతంత్ర్యాన్ని అర్ధవంతం చేసుకొని భిన్నత్వంలో ఏకత్వం అనే లక్ష్యాన్ని సాధించుకునేందుకు ప్రత్యేక రాజ్యాంగాన్ని రూపొందించుకున్నామని, ఈ రాజ్యాంగాన్ని కాపాడుకునేందుకు ప్రతి ఒక్కరు తమవంతు కృషి చేయాలని సిపిఐ జిల్లా కార్యదర్శి, కొత్తగూడెం మున్సిపల్ మాజీ వైస్ చైర్మన్ ఎస్ కె.సాబీర్ పాషా పిలుపునిచ్చారు. 76వ గణతంత్ర దినోత్సవం సందర్భంగా ఆదివారం ఆటో, భవన నిర్మాణ కార్మికులు, హమాలీ, పార్టీ కార్యాలయంతో పాటు వివిధ బస్తీల్లో జాతీయ జెండాను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఏర్పాటైన సభల్లో సాబీర్ మాట్లాడుతూ సర్వసత్తాక సామ్యవాద, లౌకిక ప్రజా స్వామిక గణతంత్ర దేశంగా అవతరించిన భారత దేశాన్ని పరిరక్షించుకోవడంతో పాటు మన గనతంత్ర రాజ్యాన్ని కాపాడుకునే భాద్యత ప్రతి ఒక్కరిపై ఉందన్నారు. ప్రపంచ మేధావి బాబా సాహెబ్ అంబేద్కర్ రాజ్యాంగాన్ని రచిస్తే ఈ రాజ్యాంగాన్ని నేటి పాలకులు తుంగలో తొక్కుతున్నారని విమర్శించారు. మోడీ అధికారంలోకి వచ్చిన తర్వాత రాజ్యాంగ విలువలను రోజురోజుకు దిగజారుస్తున్నారని ఆవేదన వ్యక్తంచేశారు. డాక్టర్ బిఆర్.అంబేద్కర్ కృషి వల్లే ప్రపంచ దేశాల్లో భారత దేశ సార్వభౌమత్వానికి ఎంతో ప్రాముఖ్యత ఏర్పడిందని, దేశం ఏటేటా అన్ని రంగాల్లో అభివద్ధి చెందేలా కృషి చేయాల్సిన పాలకులు అందుకు భిన్నంగా పాలన సాగిస్తున్నారని విమర్శించారు. దేశానికి స్వాతంత్ర్యం సిద్దంచి ఎనిమిది దశాబ్దాలకు చేరువవుతున్నప్పటికీ ఆ స్వాతంత్ర్య ఫలాలు పేదల దరి చేరలేదన్నారు. దేశంలో ఆర్థిక అసమానతలు పెరిగిపోతున్నాయని, స్వాతంత్ర్య భారతంలో ఉన్నవాడు మరింత ఉన్నవాడుగా మారుతుండగా పేదలు మరింత పేదలుగా, కనీసం రెండు పూటలా తిండి తినలేని దౌర్భాగ్య పరిస్థితులు ఏర్పడటానికి పాలకుల ప్రజావ్యతిరేక విధానాలే కారణమన్నారు. ఈ పరిస్థితులను అదిగమించేందుకు ప్రజలు చైత్యవంతులై రాజ్యాంగాన్ని, దేశాన్ని పరిరక్షించుకోవాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు దుర్గరాసి వెంకటేశ్వర్లు, సలిగంటి శ్రీనివాస్, జిల్లా సమితి సభ్యులు కంచర్ల జమలయ్య, వాసిరెడ్డి మురళి, గెడ్డాడు నగేష్, కె రత్నకుమారి, ఎస్ కె ఫహీమ్, పొలమూరి శ్రీనివాస్, కౌన్సిలర్లు ధర్మరాజు, బోయిన విజయ్ కుమార్, నాయకులు మాచర్ల శ్రీనివాస్, యూసుఫ్, పిడుగు శ్రీనివాస్, పోగుల కోటేశ్వరరావు, గుత్తుల శ్రీనివాస్, ఖయూమ్, యాండ్ర మహేష్, నేరెళ్ల రమేష్, కృష్ణ, ధనలక్ష్మి, షాహీన్, విజయలక్ష్మి, రామకృష్ణ, ఇర్ఫాన్, జహీర్, అస్మత్, జోసెఫ్, రాకేష్, షమీమ్ తదితరులు పాల్గొన్నారు.

# జనవరి 26 గణతంత్ర దినోత్సవ వేడుకల్లో పాల్గొన్న గుండాల ఎంపీటీసీ వెంకటరామిరెడ్డి.





**సీ కే న్యూస్ ఎటపాక ప్రతినిధి, ( సాయి కౌశిక్),జనవరి 26,** గుండాల గ్రామ పంచాయతీలో గుండాల సచివాలయం వద్ద మరియు, పినపల్లి జడ్పీహెచ్ఎస్ స్కూల్లో నిర్వహించిన వేడుకల్లో గుండాల ఎంపీటీసీ గొంగడి వెంకటరామిరెడ్డి, సర్పంచ్ గుండి సీతా లక్ష్మి పాల్గొన్నారు. గ్రామ సచివాలయంలో గ్రామ సెక్రెటరీ చేతుల మీదుగా జెండాను ఎగరవేసి, స్కూల్లో హెడ్మాస్టర్ సత్యనారాయణ చేతుల మీదుగా జెండాను ఎగరవేశారు. అనంతరం ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి గుండాల ఎంపీటీసీ గొంగడి వెంకటరామిరెడ్డి మాట్లాడుతూ, వేదిక మీద ఉన్న సర్పంచ్ కి,హెడ్మాస్టర్ కి, వేదిక మీద ఉన్న గ్రామ పెద్దలకు, ఎస్ఎంసి చైర్మన్ కి, స్కూల్ స్టాఫ్ కి, సచివాలయ స్టాప్ కి, పిల్లలందరికీ, ముందుగా 76వ గణతంత్ర దినోత్సవ శుభాకాంక్షలు తెలియజేసి, రిపబ్లిక్ డే జనవరి 26న ఎందుకు జరుపుకోవాలి? భారతదేశ చరిత్రలో ఆ రోజుకి ఎందుకు అంతటి విశిష్టత? అనే అంశం మీద మాట్లాడుతూ, స్వాతంత్ర్య భారతావని మొట్టమొదటి రాష్ట్రపతి డాక్టర్ రాజేంద్రప్రసాద్ 1950 జనవరి 26 న 21 ఫిరంగుల సెల్యూట్ ను స్వీకరించడంతో పాటు, భారత జాతీయ జెండాను ఎగరవేసి, దేశాన్ని సంపూర్ణ గణతంత్ర దేశంగా ప్రకటించారని తెలిపారు. నిజానికి 1949 నవంబర్ 26 నాటికి, రాజ్యాంగం అమలులోకి వచ్చినప్పటికీ ఆ రోజుకి ఒక ప్రత్యేకత ఉండాలని జనవరి 26 రిపబ్లిక్ డే గా ప్రకటించడం జరిగిందని తెలిపారు. ఈ కార్యక్రమంలో గుండాల ఎంపిటిసి గొంగడి వెంకట రామిరెడ్డి, సర్పంచ్ గుండి సీతాలక్ష్మి, స్కూల్ హెడ్మాస్టర్ సత్యనారాయణ, పంచాయతీ సెక్రెటరీ, రఘుబాబు, ఎస్ఎంసి సెక్రటరీ, దనిశెట్టి సత్య నారాయణ, స్కూల్ స్టాప్, సచివాలయ స్టాప్, మాజీ ఎంపీటీసీ రావి మాధవరావు, మరియు గ్రామ పెద్దలు స్కూల్ విద్యార్థులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

## 76 వ గణతంత్ర దినోత్సవ వేడుకలో సింజెంట యాజమాన్యం ఖాజాపూర్ లో బహుమతులు అందజేత

**జనవరి 26 (సి కే న్యూస్) చేగుంట** భారతదేశంలో నేడు 76 వ గణతంత్ర దినోత్సవ సందర్భంగా చిన్న శంకరంపేట్ మండల్ ఖాజాపూర్ గ్రామంలో ఆడి మగ వరి విత్తనోత్పత్తి సింజంట ఇండియా ప్రైవేట్ లిమిటెడ్ ఆధ్వర్యంలో ప్రభుత్వ పాఠశాల విద్యార్థులకు ఎగ్జామ్ ప్యాడ్ అంగన్వాడి పిల్లలకి పలకలు అందించడం జరిగింది ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు అంగన్వాడీ టీచర్లు గ్రామ కార్యదర్శి సింజంటా మేనేజర్ ప్రణేష్ శెట్టి, బాబు కుమార్, ఆర్గనైజర్ చౌడం శ్రీనివాస్,సూపర్వైజర్లు ఎల్లం, బాలరాజ్ గౌడ్, మహేందర్, సుధాకర్, విద్య విద్యార్థులు తల్లిదండ్రులు గ్రామ పెద్దలు పాల్గొన్నారు.



## రాజ్యాంగం కల్పించిన ఫలాలు అందరికి అందాలి.

- దేశం అగ్రగామిగా నిలవాలి.
- సంగం వెంకట పుల్లయ్య మోటార్ వెహికల్స్ ఇన్స్పెక్టర్.



**సీ కే న్యూస్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి, ( సాయి కౌశిక్),జనవరి 26,** భద్రాచలం రవాణా శాఖ యూనిట్ కార్యాలయంలో 76వ గణతంత్ర దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా మోటార్ వెహికల్స్ ఇన్స్పెక్టర్ సంగం వెంకట పుల్లయ్య జాతీయ జెండా ఆవిష్కరించి మాట్లాడుతూ,"ఎందరో స్వాతంత్ర్య సమరయోధుల త్యాగాల ఫలితంగా భారత దేశానికి 1947 ఆగస్టు 15న స్వాతంత్ర్యం సిద్ధించింది. అనంతరం డాక్టర్ బాబా సాహెబ్ అంబేద్కర్ నేతృత్వంలో రూపొందిన ప్రపంచంలోనే అతి పెద్ద రాజ్యాంగం 1950 జనవరి 26న అమల్లోకి వచ్చింది.మన రాజ్యాంగ స్ఫూర్తిని గౌరవించి, మౌలిక హక్కులను కాపాడుకుంటూ, ప్రాథమిక విధులను నిర్వర్తిస్తూ, దేశం అభివృద్ధి సాధించి అగ్రగామిగా నిలపాలని" ఆయన అన్నారు.

ఈ కార్యక్రమం నకు ముఖ్య అతిథులుగా హాజరైన శ్రీ రామకృష్ణ సమితి భద్రాచలం అధ్యక్షురాలు శ్రీమతి మువ్వా దమయంతి మరియు టీజీవో అసోసియేషన్ జిల్లా ఆర్గనైజింగ్ సెక్రటరీ డా. కామేశ్వరరావు మాట్లాడుతూ స్వాతంత్ర్య సమరయోధుల త్యాగాలను స్మరించుకుంటూ, దేశ అభివృద్ధికి ప్రతి ఒక్కరూ బాధ్యతగా కృషి చేయాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో ఆర్టిఏ సిబ్బంది పాషా, మారుతి నర్సింగ్ కాలేజ్ విద్యార్థులు పాల్గొని, దేశ సేవలో తమ బాధ్యతను గుర్తుచేసుకున్నారు. స్వాతంత్ర్య సమరయోధుల కు ఘన నివాళు లర్పించారు.

# నేతాజీ గ్రౌండ్లో మొదటి సారిగా రెపరెపలాడిన జాతీయ జెండా.

## ఫ్రెండ్లీ క్రికెట్ మ్యాచ్ ఆడిన వాకర్స్ టీమ్.





**సీ కే న్యూస్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి, ( సాయి కౌశిక్),జనవరి 26,** గత కొన్ని సంవత్సరాలుగా ఎటువంటి కార్యక్రమాలకు నోచుకోని (మణుగూరు ఏరియా స్టోర్ (గ్రౌండ్) నేతాజీ సుభాష్ చంద్రబోస్ క్రీడా మైదానంలో వాకర్స్ టీమ్ ఆధ్వర్యంలో మొదటిసారిగా జాతీయ జెండా రెపరేపలాడింది. ముందుగా 76వ గణతంత్ర దినోత్సవం ను సందర్భంగా ఆదివారం నేతాజీ సుభాష్ చంద్రబోస్ గ్రౌండ్లో నేతాజీ వాకర్స్ టీమ్ మహాత్మా గాంధీ, డాక్టరు బి ఆర్ అంబేద్కర్, సుభాష్ చంద్రబోస్ చిత్రపటాలకు పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. నేతాజీ వాకర్స్ టీమ్ ఆధ్వర్యంలో సీనియర్ సిటిజన్ లెనిన్ జాతీయ జెండాను ఎగురవేశారు. అనంతరం గ్రౌండ్లో ఉన్న యువకులకు,పిల్లలకు మిఠాయిలు పంచి శుభాకాంక్షలు తెలియజేశారు.

**సరదాగా ఫ్రెండ్లీ క్రికెట్ మ్యాచ్ ఆడిన వాకర్స్**

గణతంత్ర దినోత్సవం సందర్భంగా నేతాజీ వాకర్స్ టీం, ఏ అండ్ బి టీమ్ లుగా ఏర్పడి సరదాగా ఫ్రెండ్లీ క్రికెట్ మ్యాచ్ ఆడారు. ఏ టీమ్ కెప్టెన్ గా జెంటిల్ మెన్ సతీష్, బి టీమ్ కెప్టెన్ గా హీరో హెూండా భాస్కర్ రెడ్డి సారథ్యం వహించారు. ఈ రెండు టీమ్ లకు టాస్ వేయగా ఏ టీమ్ టాస్ గెలిచి బౌలింగ్ ఎంచుకుంది. మొదటగా జెంటిల్ మెన్ సతీష్ బి టీమ్ 12 ఓవర్లకు బ్యాటింగ్ చేసి 6 వికెట్ల నష్టానికి 75 పరుగులు చేసింది. తర్వాత 75 పరుగులను ఛేదించేందుకు బరిలోకి దిగిన భాస్కర్ రెడ్డి ఏ టీమ్ 12 ఓవర్లకు 7 వికెట్ల నష్టానికి 60 పరుగులకే ఆల్ అవుట్ అయింది. ఈ మ్యాచ్ లో మ్యాన్ ఆఫ్ ద మ్యాచ్ గా భద్రు దక్కించుకున్నాడు. ఆయనకు చిరు సత్కారం చేసి బహుమతి అందజేశారు. క్రికెట్ ఆడిన వాకర్స్ టీమ్ లకు రవళి సెల్ పాయింట్, బిటిపిఎస్ కాంట్రాక్టర్ రామకృష్ణ లు అందించిన చిరు బహుమతులను మైత్రి వెంకట రెడ్డి చేతుల మీదుగా అందజేశారు. ఫ్రెండ్లిగా ఆడిన క్రికెట్ మ్యాచ్ ను ద్విగ్విజయంగా నిర్వహించిన రావులపల్లి రామూర్తిని వాకర్స్ అభినందించారు. ఈ కార్యక్రమంలో సామా శ్రీనివాసరెడ్డి, తాళ్లపల్లి యాదగిరి గౌడ్, వడ్డాణం రమేష్, జొన్నలగడ్డ వెంకటేశ్వరరావు, దొబ్బల శేషగిరిరావు, శ్యామల రామిరెడ్డి, శంకర్ రెడ్డి, దేశబోయిన తిరుపతిరావు, ప్రసాద్, కనుకు రమేష్, బొసెట్టి రవి, బాంబే వెంకటేశ్వరరావు, గోల్డ్ షాప్ శంకర్, కురిమెల్ల శ్రీనివాసరావు, వాగబోయిన నాగేశ్వరరావు, కొండి శ్యామ్ కుమార్, రామిరెడ్డి, వినీల్, వంగా సంతోష్, ఆర్ సుమన్, ఏ కిరణ్, జగదీష్, రమేష్ తదితరులు పాల్గొన్నారు.

## స్టార్ చిల్డ్రన్ హైస్కూల్ లో ఘనంగా గణతంత్ర దినోత్సవం వేడుకలు.



**సీ కే న్యూస్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి, ( సాయి కౌశిక్),జనవరి 26,** పాల్వంచ మార్కెట్ ఏరియాలో గల స్టార్ చిల్డ్రన్ హైస్కూల్ లో ఆదివారం నాడు గణతంత్ర దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించినారు. తొలుత పాఠశాల సీనియర్ అధ్యాపకురాలు జి రమాదేవి పతాక ఆవిష్కరణ చేసినారు. అనంతరం ఏర్పాటు చేసిన కార్యక్రమంలో కరస్పాండెంట్ జి భాస్కరరావు మాట్లాడుతూ రాజ్యాంగం దేశ అత్యున్నత చట్టమని పేర్కొన్నారు. దేశానికి ఒక క్రమబద్ధమైన, అర్థవంతమైన రాజ్యాంగం ను రూపొందించిన ఘనత డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ కు దక్కుతుందని పేర్కొన్నారు. భిన్నత్వంలో ఏకత్వం భారత దేశం బలమని, దేశంలో నెలకొన్న ఆర్థిక సామాజిక అంతరాలను తగ్గించుటలో యువత ప్రధాన పాత్ర పోషించాలని సూచించినారు. రాజ్యాంగం అందరికీ సమాన హక్కులను కల్పించినదని అందువలనే ఒక పేద గిరిజన మహిళ దేశ అత్యున్నత పదవిని అలంకరించ గలిగినదని తెలియజేసినారు. ఈ సందర్భంగా దేశ సరిహద్దులను కాపాడే సైనికులు యొక్క సేవలకు,అన్నం పెట్టే రైతన్నల కు , సాంకేతికపరంగా దేశాన్ని అభివృద్ధి పథంలో నడిపిస్తున్న శాస్త్రవేత్తలకు కృతజ్ఞతలు తెలియజేసినారు. అనంతరం దేశ ఔన్నత్యమును గూర్చి తెలియజేస్తూ ప్రదర్శించిన సాంస్కృతిక కార్యక్రమాలు ప్రతి ఒక్కరిని విశేషంగా ఆకర్షించినవి. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ జి శ్రీనివాస్ రెడ్డి, అధ్యాపకులు, విద్యార్థులు మరియు తల్లిదండ్రులు పాల్గొన్నారు.

## కామ్రేడ్ కాసాని అయిలయ్య మృతికి సంతాపం వ్యక్తం చేసిన వనమా రాఘవ



**సీ కే న్యూస్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి, ( సాయి కౌశిక్),జనవరి 26,** సిపిఎం రాష్ట్ర సీనియర్ నాయకులు, సుజాతనగర్ మాజీ సర్పంచ్ కామ్రేడ్ కాసాని ఐలయ్య పార్థివ దేహాన్ని సందర్శించి, పూలమాలవేసి, ఘన నివాళులు అర్పించిన బిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు వనమా రాఘవేందర్. వనమా రాఘవ వెంట మాజీ ఆత్మ కమిటీ చైర్మన్ బత్తుల వీరయ్య, మున్సిపల్ వైస్ చైర్మన్ దామోదర్ యాదవ్, కౌన్సిలర్ రుక్కువేందర్ బండారి, మాజీ ఉర్దూగర్ కమిటీ చైర్మన్ అన్వర్ పాషా, మండల కార్యదర్శి సత్యనారాయణ (సంపు) బిఆర్ఎస్ పార్టీ నాయకులు పెద్దమల్ల నరేందర్ నాగబాబు, వినోద్, బొమ్మిడి రమాకాంత్ యాదవ్, సురేందర్, ఆవునూరి చంద్రయ్య, శ్రీకాంత్, నరసింహారావు, ఉపేందర్, బాలాజీ, కళ్యాణ్, సాంబ, రమేష్, చిన్న, చిల్డ్ రవి, సుధీర్ తదితరులు పాల్గొన్నారు.

## రామవరం టీబీజీకేఎస్ ఆఫీసులో టిబిజి కేఎస్ ఆధ్వర్యంలో 76వ గణతంత్ర దినోత్సవ వేడుకలు.





**సీ కే న్యూస్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి, ( సాయి కౌశిక్),జనవరి 26,** రామవరం టీబీజీకేఎస్ ఆఫీసులో టిబిజి కేఎస్ ఆధ్వర్యంలో 76వ గణతంత్ర దినోత్సవ సందర్భంగా జాతీయ జెండా ఆవిష్కరించారు. ఈ యొక్క జెండా ఆవిష్కరణ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా టీబీజీ కేఎస్ రాష్ట్ర చీఫ్ జనరల్ సెక్రెటరీ కాపుకృష్ణ, మున్సిపల్ చైర్ పర్సన్ కాపు సీతాలక్ష్మి హాజరై జెండా ఎగరవేశారు. ఈ యొక్క కార్యక్రమంలో టీబీజీకేఎస్ సెంట్రల్ ఆర్గనైజెంగ్ సెక్రెటరీ కాగితపు విజయకుమార్, శంకర్, బ్రాంచి సెక్రటరీలు అశోక్, శివ, జయపాల్, వెంకటేశ్వర్లు, సూర్యనారాయణ, సూరజ్, తిరుపతి టిఆర్ఎస్ పార్టీ నాయకులు మొరుద్దిన్, షరీఫ్,గౌస్,షమ్మీ,చంద్రయ్య, లచ్చి రామ్,సుందర్లాల్ పాసి,పెంట్రాజ్, నాగరాజు, కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

# జర్నలిస్టుల ఇళ్ళ స్థలాల కోసం ఇక యుద్ధమే






- ఇంటి స్థలాల కోసం ఖమ్మంలో జర్నలిస్టుల అక్రందన
- గణతంత్ర దినోత్సవం రోజు అంబేద్కర్ కు మొర
- ఇంటి స్థలాలను సాధించేంత వరకు దశల వారి ఆందోళన
- రాష్ట్ర టీయూడబ్ల్యూజే (ఐజెయు)రాష్ట్ర కార్యదర్శి కె. రాంనారాయణ, టీయూడబ్ల్యూజే (టీజేఎఫ్) జిల్లా అధ్యక్షులు ఆకుతోట ఆదినారాయణ, జర్నలిస్ట్ హౌసింగ్ సొసైటీ అధ్యక్షులు కనకం సైదులు
- భారీగా కదలివచ్చి అంబేద్కర్ కు మొర పెట్టుకున్నఖమ్మం సెగ్మెంట్ జర్నలిస్టులు
- ఏకత్రాటిపైకి వచ్చిన ఖమ్మం జర్నలిస్టు సమాజం

**సికె న్యూస్ ప్రతినిధిఖమ్మం, జనవరి 26 :** ఖమ్మం నియోజకవర్గంలోని జర్నలిస్టుల ఇళ్ళ స్థలాల కోసం గణతంత్ర దినోత్సవం రోజు జర్నలిస్టుల లోకం కదలివచ్చింది. మూడు దశాబ్దాల కలను సాకారం చేస్తూ రాష్ట్ర ప్రభుత్వం జారీ చేసిన జివో ను అమలు చేయాలని కోరుతూ ఖమ్మం నియోజకవర్గం నుంచి భారీ సంఖ్యలో కదిలివచ్చిన జర్నలిస్టులు ముక్తకంఠంతో రాజ్యంగ పితామహుడు డాక్టర్ బిఆర్ అంబేద్కర్ విగ్రహానికి మొరపెట్టుకున్నారు. ఖమ్మం నగరంలో జెడ్పి సెంటర్ లోని సంఘ సంస్కర్త, దేశ ప్రజలకు స్వేచ్ఛ, వాక్ స్వతంత్రాన్ని ఇచ్చిన స్పూర్తి దాత మహానీయుడు డాక్టర్ బిఆర్ అంబేద్కర్ విగ్రహం ముందు ఇళ్ళ స్థలాలు రాకుండా అడ్డుపడుతున్న అద్రశ్యశక్తిపై జర్నలిస్టులంతా ఆదివారం అక్రందన వ్యక్తం చేశారు. దేశానికి రాజ్యంగం అధించి 75 సంవత్సరాలు పూర్తి చేసుకోని 76వ సంవత్సరంలోకి అడుగిడిన సందర్భంగా ఆదివారం జర్నలిస్టులంతా తమ న్యాయమైన హక్కును కల్పించాలని అంబేద్కరుడిని వేడుకున్నారు. గడిచిన మూడు దశబ్ధకాలంలో జర్నలిస్టుల నోటికాడికి వచ్చిన ముద్దను లాక్కుంటున్నారని, మళ్ళీ ఈసారి కూడా అదే పరిస్థితి ఏర్పడిందన్నారు. రాష్ట్రంలో ఎక్కడ లేనివిధంగా ఒక్క ఖమ్మం జిల్లాలోనే జర్నలిస్టుల హౌజింగ్ సోసైటికి ప్రభుత్వం 23.02 ఎకరాల స్థలాన్ని కేటాయించిందని, మార్కేట్ విలువ ప్రకారం ప్రభుత్వానికి డబ్బులు చెల్లించి స్థలాన్ని స్వాధీనం చేసుకోవాలనే అనుమతి పత్రాన్ని కూడా జారీ చేసిన తరువాత ఈ పక్రియను అర్థాంతరంగా నిలిపివేయడం జర్నలిస్టుల 25 ఏండ్ల ఆశలపై నీళ్ళు చల్లినట్లయ్యిందన్నారు. రాష్ట్ర ప్రభుత్వం గుర్తింపు పొందిన మూడు ప్రధాన జర్నలిస్టు సంఘాలు ఒక్క త్రాటిపైకి వచ్చి, ఇళ్ళ స్థలాల సోసైటీని ప్రక్షాళన చేసుకొని ఐక్యంగా ముందుకు సాగుతున్న తరుణంలో ఇంటి పట్టాలు చేతికి వచ్చే సమయంలో రాష్టాన్ని సాకుగా చూపి మా కడుపుకొట్టడం తగదన్నారు. ఖమ్మం జిల్లా నుంచి ముగ్గరు మంత్రులు రాష్ట్ర క్యాబినేట్ లో ప్రాతినిధ్యం వహిస్తున్నారని మా ఆవేదనను, అక్రందనను అర్థం చేసుకొని ఖమ్మం జిల్లా నుంచే జర్నలిస్టులకు ఇళ్ళ స్థలాల పంపిణీ కార్యక్రమానికి శ్రీకారం చుట్టాలని వారు విన్నవించుకున్నారు. జర్నలిస్టులకు, తెలంగాణ ఉద్యమ కారులకు ఇళ్ళ స్థలాను అందిస్తామని కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల ముందు తమ మ్యానిఫెస్టోలో చేర్చారని ఈ సందర్భంగా వారు గుర్తు చేశారు.

**ఇళ్ల స్థలాల కోసం ఇక ఉద్యమమే : రాంనారాయణ**

ఖమ్మంలో ఇళ్ళ స్థలాల కోసం దశలవారిగా ఆందోళనకు జర్నలిస్టులంతా సిద్దంగా ఉండాలని టీయూడబ్ల్యూజే(ఐజెయు) రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కట్టెకోల రాంనారాయణ పిలుపునిచ్చారు. జెడ్పి సెంటర్ వద్ద జరిగిన జర్నలిస్టుల కార్యక్రమానికి ఆయన ముఖ్య అతిధిగా హాజరై ప్రసంగిస్తూ ఈరోజు నుంచే ఉద్యమకార్యచరణ ప్రారంభం అయ్యిందని ఇది ఆరంభమేనని అవసరం అయితే జిల్లా వ్యాప్తంగా ఎక్కడికి అక్కడే దిగ్బంధనం చేస్తామన్నారు. గత ప్రభుత్వాలు కూడా జర్నలిస్టులకు ఇళ్ల స్థలాలు ఇస్తామని ఆశ చూపాయని, గత ప్రభుత్వంలో ఏకంగా జీవో జారీ చేసి స్థలాన్ని కూడా కేటాయించిందని దానిని అమలు చేయడంలో మాత్రం ఎందకు జాప్యం జరుగుతుందని ఆయన ప్రశ్నించారు. రాష్ట్రంలో అనేక జిల్లాలో జర్నలిస్టులకు ఇళ్ళ స్థలాలను కేటాయించారని, ఇటివలనే మంత్రి పొన్నం ప్రభాకర్ హుస్నాబాద్ లోని జర్నలిస్టులకు కూడా ఇళ్ధ స్థలాలను ఇప్పించారని, హుజూర్ నగర్ లో మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి జర్నలిస్టులకు ఇళ్ళ స్థలాలను ఇప్పించారని ఆయన గుర్తు చేశారు. రాష్ట్రంలో ఎక్కడ లేనివిధంగా ఖమ్మం జర్నలిస్టుల హౌజింగ్ సోసైటికి ప్రభుత్వం స్థలాన్ని కేటాయించిందని ఇతర జిల్లాలో ఎక్కడ స్థలాన్ని కేటాయించిన దాఖలాలు లేవన్నారు. స్థల కేటాయింపుతో పాటు ప్రభుత్వ అమోదం ఉన్నందున తక్షణమే ఇళ్ధ స్థలాలను పంపిణి చేసేవిధంగా జిల్లాకు చెందిన ముగ్గురు మంత్రులు చోరవ తీసుకొని అర్హులైన జర్నలిస్టులందరికి ఇళ్ళ స్థలాలు దక్కేవిధంగా క్రషి చేయాలని కోరారు.

**ఇండ్ల స్థలాలు ఇచ్చి తీరాల్సిందే : టీజేఎఫ్ జిల్లా అధ్యక్షులు ఆకుతోట ఆదినారాయణ**

జర్నలిస్టులకు ప్రభుత్వ హామీ మేరకు ఇళ్ల స్థలాలు ఇచ్చి తీరాల్సిందేనని టిజెఎఫ్ జిల్లా అధ్యక్షులు ఆకుతోట ఆదినారాయణ అన్నారు. ఈ సందర్భంగా ఆదినారాయణ మాట్లాడుతూ... ఖమ్మం జర్నలిస్టులకు గత ప్రభుత్వం 23.02 ఎకరాల భూమిని కేటాయిస్తూ జీవో జారీ చేసిందని, అటువంటి జీవో అమలు చేయవలసిన పాలకులు నేడు విస్మరిస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. చేతికి అందినట్లే అంది అడుగడుగునా ఆటంకాలు సృష్టిస్తున్నారని ఇది మంచి పరిణామం కాదని, గత 30 సంవత్సరాలుగా జర్నలిస్టులు ఇళ్ల స్థలాల కోసం ఎదురుచూస్తున్నారని కానీ, సమస్య మాత్రం పరిష్కారం కావడం లేదని ఆవేదన వెలిబుచ్చారు. అంతా రేడి అయిందనుకున్న తరుణంలో అద్రశ్య శక్తి అడ్డుకుందని సమాచారం ఉందని, సమాజసేవ కోసం పనిచేస్తున్న జర్నలిస్టుల పట్ల సానకులంగా వ్యవహరించాలని ఆయన కోరారు. నేడు అంబేద్కర్ కు ఇచ్చే వినతి పత్రంతో మొదలయ్యే జర్నలిస్టుల ఆందోళన మరింత ఉధృతం చేస్తామని జర్నలిస్టులకు ఇళ్ల స్థలాలు వచ్చేవరకు ఈ పోరాటం కొనసాగిస్తామన్నారు.

**పని పూర్తయిన ఇళ్ల స్థలాలను జర్నలిస్టులకు అందజేయాలి : స్థంభాద్రి జర్నలిస్టు హౌజింగ్ సోసైటి అధ్యక్షులు కనకం సైదులు**

జర్నలిస్టుల ఇళ్ల స్థలాల ప్రక్రియ అధికారుల పరంగా పూర్తి కావచ్చిందని, వెంటనే జర్నలిస్టులకు అందజేయాలని స్థంభాద్రి జర్నలిస్టు హౌజింగ్ సోసైటి అధ్యక్షులు కనకం సైదులు అన్నారు. ఈ సందర్భంగా కనకం సైదులు మాట్లాడుతూ... ఖమ్మం జర్నలిస్టులకు ఇళ్ల స్థలాలు ఇచ్చేందుకు గత ప్రభుత్వం క్యాబినెట్ తీర్మాణం చేసిందని, ఈ ప్రభుత్వం కూడా జర్నలిస్టుల పక్షాన ఇళ్లస్థలాలు ఇస్తామని చెప్పి నేటి వరకు ఇవ్వకుండా తాత్సారం చేస్తున్న తీరు బాధాకరమైందన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం జర్నలిస్టులకు ఇచ్చిన హామీ అమలు చేయాలని, ముగ్గురు మంత్రులు ఉన్నా ఖమ్మంలో మాత్రం జర్నలిస్టులకు తీవ్ర అన్యాయం జరుగుతుందని ఇళ్ల స్థలాలు సొసైటీకి భూమి కేటాయిస్తామని కలెక్టర్ మెమో తయారు చేసి సోసైటికి ఇచ్చేందుకు సిద్ధంగా ఉన్న తరుణంలో అర్ధాంతరంగా ఆపివేసి రాష్ట్రాన్ని సాకుగా చూపించి ఖమ్మం జర్నలిస్టులకు నష్టం నష్టం చేసేలా వ్యవహరిస్తున్నారని ఆయన అన్నారు. అందుకే తమ గోడును రిపబ్లిక్ డే రోజు డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ కి వినతిపత్రమిచ్చి తమకు ఇళ్ల స్థలాలు ఇచ్చేలా ప్రజాప్రతినిధులకు అధికారులకు కనువిప్పు కలిగించేలా చూడాలని వేడుకున్నామన్నారు. తమ సమస్య పరిష్కారం కాకపోతే దశల వారిగా పోరాటం కొనసాగిస్తామని ఆయన స్పష్టం చేశారు. టీయూడబ్ల్యూజే (ఐజెయు) జిల్లా అధ్యక్షులు వనం వెంకటేశ్వర్లు అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో సీనియర్ పాత్రికేయులు నలజాల వెంకట్రావ్ మాట్లాడుతూ.. ప్రజాస్వామ్యానికి నాలుగు స్థంభాల్లో మూడు స్థంభాల ప్రతినిధులు ప్రభుత్వ వేతనాలు చెల్లిస్తుండగా, నాలుగో స్థంభమైన ఫోర్త్ ఎస్టేట్ సమాజసేవ కోసం గౌరవ వేతనాలతో చాలి చాలనీ జీవితాలను గడుపుతున్నారని అన్నారు. మాకున్న హక్కు కోసం గణతంత్ర దినోత్సవం నాడు అంబేదర్క్ కు వినతిపత్రంతో మొర పెట్టుకున్నామని అన్నారు. నేటి పాలకులు తమ మొరను అలకించి తమ ఇళ్ళ సమస్యను పరిష్కరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో జర్నలిస్ట్ నాయకులు మాటేటి వేణుగోపాల్, మైసా పాపారావు, మైనోద్దిన్, మామిడాల భూపాల్ రావు, తాళ్ళూరి మురళీ క్రష్ణ, సాక్షి మహేందర్, టివి9 నారాయణ, ఏబీఎన్ శ్రీధర్, ఈటీవీ లింగయ్య, చిర్రా రవి, బొల్లం శ్రీనివాస్, సాంబశివరావు, ప్రశాంత్ రెడ్డి, రజనీకాంత్, గుద్దేటి రమేష్ బాబు, జనతా శివ, జనార్ధనచారి, నామ పురుషోత్తం, కళ్యాణ్, పసుపులేటి సత్యనారాయణ, ఉషోదయం శ్రీనివాస్, వేణుగోపాల్, మేడి రమేష్, రాంబాబు, జగదీశ్, జానీ, రాఘవ, చక్రవర్తి టౌన్ రిపోర్టర్లు రాంబాబు, హరీశ్, మోహన్, నాగేశ్వర్ రావు, తిరుపతి, అలస్యం అప్పారావు, నాగరాజు తో పాటు సుధాకర్, విజయ్, వినయ్, రాజు, సాయి రఘునాధపాలేం, ఖమ్మం అర్బన్ మండలాల పాత్రికేయులు డెస్క్ జర్నలిస్టులు ప్రసాద్ రావు, నారాయణరావు, మహిళా జర్నలిస్టులు మధులత, ఈశ్వరీ, రోజా తదితరులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు. అనంతరం డాక్టర్ బాబా సాహేబ్ అంబేద్కర్ విగ్రహంతో పాటు రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క్, రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వర్ రావు లకు తమ సమస్యలతో కూడిన వినతిపత్రాలను అందజేశారు.






# దేశం కోసం ప్రాణాలర్పించిన ఎందరో త్యాగధనుల ఆశయాలను నెరవేర్చుదాం.


## రాష్ట్ర మార్కెఫెడ్ డైరెక్టర్, డిసిఎంఎస్ చైర్మన్ కొత్వాల

## కొత్వాల ఆధ్వర్యంలో పాల్వంచలో పలు ప్రాంతాల్లో పతాకావిష్కరణ.

**సీ కే న్యూస్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి, ( సాయి కౌశిక్), జనవరి 26,**భారతదేశం కోసం ప్రాణాలర్పించిన ఎందరో త్యాగధనుల ఆశయాలను అందరు నెరవేర్చాలని రాష్ట్ర మార్కెఫెడ్ డైరెక్టర్, డిసిఎంఎస్ చైర్మన్ కొత్వాల శ్రీనివాసరావు అన్నారు.

76 వ గణతంత్ర దినోత్సవం సందర్భంగా పాల్వంచ కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో కొత్వాల నాయకత్వంలో పాల్వంచ పట్టణంలో పలు చోట్ల పతాకావిష్కరణ జరిపారు. పట్టణ పరిధిలోని కూరగాయల మార్కెట్ లో రాజీవ్ గాంధీ విగ్రహానికి కొత్వాల పూలమాల వేసి నివాళు లర్పించారు. రాజీవ్ కూరగాయల మార్కెట్, నటరాజ్ సెంటర్, కరకవాగు, అంబేద్కర్ సెంటర్, దమ్మపేట సెంటర్, పాత పాల్వంచ, నవభారత్‌లి సెంటర్లలో లికొత్వాల పతాకావిష్కరణ జరిపారు.

ఈ కార్యక్రమాల్లో పాల్వంచ మాజీ జడ్పిటిసి యర్రంశెట్టి ముత్తయ్య, మండల కాంగ్రెస్ అధ్యక్షులు కోండం వెంకన్న, ఐ ఎన్ టి యు సి జిల్లా అధ్యక్షులు ఎస్ ఏ జలీల్, లేబర్ సెల్ చైర్మన్ సాదం రామ కృష్ణ, పట్టణ యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు పైడిపల్లి మహేష్, కాంగ్రెస్ నాయకులు ఎస్ పి ఆర్ కె ఆచార్యులు, కాల్వ భాస్కరరావు, కనగాల నారాయణరావు, తుమ్మల శివారెడ్డి, చింతా నాగరాజు, చాంద్ పాషా, కందుకూరి రాము, పులి సత్యనారాయణ, గంగిరెడ్డి భువన సుందర్ రెడ్డి, కాపర్తి వెంకటాచారి, దారా చిరంజీవి, ఉండేటి శాంతివర్ధన్, కాపా శ్రీను, పాకలపాటి రోశయ్య చౌదరి, బాలూ నాయక్, చెన్నూరి



రాము, మాలోత్ కోటి నాయక్, కే ప్రవీణ్, రషీద్, షఫి, గణేష్, ఖాజామియా, కరీం, మాదిరాజు మధు, యాదయ్య, దేవి, మీసా లింగయ్య, చేరాలు, అజిత్, సులేమాన్ ఖాన్, మస్నా శ్రీను, శనగ



రామచందర్, అగ్నిమండల భాస్కర్, సందు ప్రభాకర్, కూరగాయల సత్యనారాయణ, యాకుబ్, తదితరులు పాల్గొన్నారు.

## పల్లెర్లలో ఘనంగా గణతంత్ర దినోత్సవ వేడుకలు

### జెండా ఆవిష్కరించిన నాయకులు



**సి కె న్యూస్ ఆత్మకూర్ ఎం రిపోర్టర్ షేక్ అజీజ్** ఆత్మకూర్ (ఎం) జనవరి 26 పల్లెర్ల గ్రామంలో 76వ గణతంత్ర దినోత్సవ వేడుకలు ఘనంగా జరుపుకున్నారు. ఈ సందర్భంగా వివిధ పార్టీల నాయకులు మరియు కుల సంఘాల ఆధ్వర్యంలో జాతీయ జెండా ఆవిష్కరణ ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సెక్రటరీ నరేష్ మాజీ ఎంపీటీసీ మల్లారెడ్డి మాజీ వార్డు మెంబర్లు నర్సింహా రెడ్డి వెంకన్న శ్రీహరి కారోబార్ స్వామి కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షులు నల్లారెడ్డి బిఆర్ఎస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షులు నరేందర్ రెడ్డి బిజెపి గ్రామ శాఖ అధ్యక్షులు వెంకటేశం యాదవ సంఘం అధ్యక్షులు వెంకన్న గౌడ సంఘం అధ్యక్షులు లక్ష్మయ్యస్వామి ముదిరాజ్ సంఘం అధ్యక్షులు వెంకటేశం కార్యదర్శి ప్రసన్న వివిధ పార్టీల నాయకులు గ్రామ యువత కుల సంఘాల నాయకులు మహిళా సంఘం నాయకురాలులు విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## మువ్వన్నెల జెండా తో మురిసిన యాదవ సంఘం





**సి కె న్యూస్ ఆత్మకూర్ ఎం రిపోర్టర్ షేక్ అజీజ్** జాతీయ పతాకాన్ని ఎగరేసిన యాదవ సంఘం అధ్యక్షులు మంటిపల్లి వెంకన్న యాదవ్ ఆత్మకూర్(ఎం) జనవరి 26 పల్లెర్ల గ్రామంలో యాదవ సంఘం ఆధ్వర్యంలో 76వ గణతంత్ర దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. యాదవ సంఘం అధ్యక్షులు మంటిపల్లి వెంకన్న యాదవ్ జాతీయ పతాకాన్ని ఎగరేశారు. ఉపాధ్యక్షులు బండి ఐలయ్య యాదవ్ కార్యదర్శి కన్నెబోయిన మహేష్ అంబేద్కర్ చిత్రపటానికి పూలమాలలు వేసి వారి ఆశయాలు గుర్తుచేశారు. అనంతరం స్వీట్స్ పంపిణీ చేసిన కన్నెబోయిన నర్సింహా యాదవ్ రవికుమార్ యాదవ్ మల్లేష్ యాదవ్ మచ్చగిరి యాదవ్ కిరణ్ యాదవ్ యాదవ సంఘం నాయకులు తదితరులు పాల్గొన్నారు

## గౌడ సంఘం భవనంలో గణతంత్ర దినోత్సవ వేడుకలు



**సి కె న్యూస్ ఆత్మకూర్ ఎం రిపోర్టర్ షేక్ అజీజ్** జాతీయ జెండా ఆవిష్కరించిన అధ్యక్షులు నోముల లక్ష్మయ్య స్వామిఆత్మకూర్(ఎం) జనవరి 26 పల్లెర్ల గ్రామ గౌడ సంఘం భవనంలో 76వ గణతంత్ర దినోత్సవ వేడుకలు గౌడ సంఘం నాయకులు నిర్వహించారు. గౌడ సంఘం అధ్యక్షులు లక్ష్మయ్య స్వామి జాతీయ జెండా ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యక్షులు లోడి శ్రీహరి,మెంబర్లు నోముల కిష్టయ్య, లోడి నాగరాజు, పెదగాని వెంకన్న, నోముల శేఖర్, లోడి వెంకన్న,నోములు దేవయ్య, తండ మచ్చగిరి గౌడ సంఘం నాయకులు తదితరులు పాల్గొన్నారు

## పల్లెర్లలో ఘనంగా గణతంత్ర దినోత్సవ వేడుకలు



**సి కె న్యూస్ ఆత్మకూర్ ఎం రిపోర్టర్ షేక్ అజీజ్** జెండా ఆవిష్కరించిన నాయకులు ఆత్మకూర్ (ఎం) జనవరి 26 పల్లెర్ల గ్రామంలో 76వ గణతంత్ర దినోత్సవ వేడుకలు ఘనంగా జరుపుకున్నారు. ఈ సందర్భంగా వివిధ పార్టీల నాయకులు మరియు కుల సంఘాల ఆధ్వర్యంలో జాతీయ జెండా ఆవిష్కరణ ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సెక్రటరీ నరేష్ మాజీ ఎంపీటీసీ మల్లారెడ్డి మాజీ వార్డు మెంబర్లు నర్సింహా రెడ్డి వెంకన్న శ్రీహరి కారోబార్ స్వామి కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షులు నల్లారెడ్డి బిఆర్ఎస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షులు నరేందర్ రెడ్డి బిజెపి గ్రామ శాఖ అధ్యక్షులు వెంకటేశం యాదవ సంఘం అధ్యక్షులు వెంకన్న గౌడ సంఘం అధ్యక్షులు లక్ష్మయ్యస్వామి ముదిరాజ్ సంఘం అధ్యక్షులు వెంకటేశం కార్యదర్శి ప్రసన్న వివిధ పార్టీల నాయకులు గ్రామ యువత కుల సంఘాల నాయకులు మహిళా సంఘం నాయకురాలులు విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా గణతంత్ర దినోత్సవ వేడుకలు





### అన్నారుగూడెం, బాలపేట గ్రామపంచాయతీ కార్యాలయాలలో జాతీయ జెండా ఎగరవేసిన సెక్రటరీ వెంకటేశ్వర్లు

**తల్లాడ / జనవరి /26 సీకే న్యూస్ ప్రతినిధి విజయ్** ఆదివారం 76వ గణతంత్ర దినోత్సవ వేడుకల్లో భాగంగా అన్నారుగూడెం బాలాపేట గ్రామపంచాయతీ కార్యాలయంలో సెక్రటరీ వెంకటేశ్వర్లు జాతీయ జెండాను ఎగరవేశారు ఈ సందర్భంగా సెక్రటరీ మాట్లాడుతూ...భారతదేశంలో గణతంత్ర దినోత్సవాన్ని భారత రాజ్యాంగం అమలులోకి వచ్చిన రోజుగా జనవరి 26ను జరుపుకుంటారు. మొదట భారత రాజ్యాంగ సభలో 1949 నవంబరు 26న రాజ్యాంగం ఆమోదం పొందగా భారతదేశం స్వతంత్ర గణతంత్రంగా ఆవిర్భవించేందుకు 1950 జనవరి 26లో దీనిని ఒక ప్రజాతంత్ర పరిపాలన పద్ధతితో పాటుగా అమలులోకి తీసుకురావాలని నిర్ణయించడం జరిగిందని గుర్తు చేశారు. అంతేకాకుండా భారత రాజ్యాంగం నిర్మాత డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ కు ఎంతో రుణపడి ఉండాలని గుర్తు చేశారు. తదనంతరం మిఠాయిలు స్వీట్లు పంపిణి చేశారు. ఈ కార్యక్రమంలో నాయకులు తుమ్మలపల్లి రమేష్, పొన్నం కృష్ణయ్య మాజీ ఎంపిటిసి తాళ్ల జోసెఫ్, గోవింద శీను (ట్రాక్టర్ ), గుమ్మవలరాజు, ఎల్లం వెంకటయ్య, మారెళ్ళ కోటేశ్వరరావు కోసూరు వెంకటేశ్వరరావు కె.వి, తాళ్లగస్టీన్, గొడ్ల కృష్ణ, కందుల నారాయణ, రామారావు, గౌడ సంఘం నాయకులు రావుల గోపి గౌడ్, యువ నాయకులు గోగుల రాఘవ, రాములు, పంచాయతీ గుమస్తా రమేష్,మహేష్ అంగనవాడి టీచర్లు ఆశా కార్యకర్తలు, గ్రామ పంచాయతీ సిబ్బంది, భవాని, ఫీల్డ్ అసిస్టెంట్ హుస్సేన్,గ్రామ ప్రజలు, చిన్నారులు పాల్గొన్నారు

# లిటిల్ ఫ్లవర్స్ విద్యా సంస్థలలో ఘనంగా గణతంత్ర దినోత్సవ వేడుకలు...!

### ఆకట్టుకున్న చిన్నారుల సాంస్కృతిక కార్యక్రమాలు.




**సీ కే న్యూస్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి, ( సాయి కౌశిక్ ),జనవరి 26,** పట్టణంలోని లిటిల్ ఫ్లవర్స్ విద్యాసంస్థలలో గణతంత్ర దినోత్సవ వేడుకలు అంగరంగ వైభవంగా ఉత్సాహ భరిత వాతావరణం లో నిర్వహించారు. గణతంత్ర దినోత్సవ సందర్భంగా విద్యా సంస్థల ఆవరణలో నిర్వహించిన చిన్నారుల సాంస్కృతిక కార్యక్రమాలు విశేషంగా ఆకట్టుకున్నాయి. దేశ భక్తి జాతీయ గీతాలకు చిన్నారులు చేసి నృత్యం అదేవిధంగా స్వాతంత్ర పోరాటం పై ఉపన్యాస పోటీలు వ్యాసరచన పోటీలు నిర్వహించి విజేతలుగా నిలిచిన చిన్నారులకు బహుమతులను ప్రధానం చేశారు. వేడుకల్లో భాగంగా జాతీయ నాయకుల చిత్రపటాలకు విద్యా సంస్థల డైరెక్టర్ మాగంటి ప్రసాద్ బాబు పూలమాలలు వేసి ఘన నివాళులు అర్పించగా మరో డైరెక్టర్ మాగంటి రమేష్ బాబు జాతీయ జెండాను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా విద్యార్థినీ విద్యార్థులను ఉద్దేశించి మాగంటి ప్రసాద్ బాబు రమేష్ బాబులు మాట్లాడుతూ ఎందరో తమ ప్రాణాలను పణంగా పెట్టి దేశానికి స్వాతంత్రం తీసుకొచ్చాక మన రాజ్యాంగాన్ని మనమే రాసుకొని మన చట్టాలను మనమే రూపొందించుకొని స్వేచ్ఛ స్వాతంత్రం ప్రతి భారతీయుడికి అందాలన్న లక్ష్యంతో రాజ్యాంగాన్ని రూపొందించుకొని జనవరి 26 నుండి భారత రాజ్యాంగాన్ని అమల్లోకి తీసుకు వచ్చారని అందుకే జనవరి 26 గణతంత్ర దినోత్సవం గా దేశ ప్రజలు జరుపుకుంటున్నారని తెలిపారు. దేశంలో శాంతి సమగ్రతను కాపాడేందుకు విద్యార్థులు ముందుండాలని కోరారు. విద్యార్థి దశనుండే క్రమశిక్షణ అలవాటు చేసుకుంటూ దేశ ప్రతిష్టను పెంచే విధంగా విద్యార్థులు ఉత్తమ పౌరులుగా ఎదగాలని కోరారు. ప్రపంచవ్యాప్తంగా అన్ని ప్రధాన దేశాలలో మన భారత విద్యార్థులే రాణిస్తున్నారని ఎంతోమంది మేధావులు మనదేశంలోనే స్వేచ్ఛ వాతావరణం లో విద్యను అభ్యసించి ప్రపంచంలో రాణిస్తున్నారని అది మన దేశం యొక్క గౌరవ ప్రతిష్టలను పెంచుతుందని స్పష్టం చేశారు. ఏజెన్సీ ప్రాంతంలో విద్యార్థులకు ఉన్నతమైన విలువలతో కూడిన విద్యను అందించేందుకు లిటిల్ ఫ్లవర్స్ విద్యాసంస్థలు కృషి చేస్తున్నాయని భవిష్యత్తులో మరెన్నో విజయాలు సాధించేందుకు విద్యాసంస్థలు సిద్ధంగా ఉన్నాయని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయిని ఉపాధ్యాయులు విద్యార్థుల తల్లితండ్రులు పాల్గొన్నారు

# గణతంత్ర దినోత్సవ సందర్భంగా ఐ డి ఓ సి కార్యాలయంలో ఘనంగా సాంస్కృతిక కార్యక్రమాలు.







**సీ కే న్యూస్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి , (సాయి కౌశిక్ ),జనవరి 26,**76వ గణతంత్ర దినోత్సవ వేడుకలు పురస్కరించు కొని ఆదివారం సాయంత్రం ఐ డి ఓ సి కార్యాలయం సమావేశ మందిరంలో ప్రభుత్వ పాఠశాల విద్యార్థిని విద్యార్థులచే సాంస్కృతిక కార్యక్రమాలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమాలలో ముఖ్యఅతిథిగా జిల్లా కలెక్టర్ జితేష్ వి పాటిల్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా విద్యార్థులు చేసిన నృత్య ప్రదర్శనలు అందరినీ ఆకట్టుకున్నాయి. ఈ కార్యక్రమంలో భాగంగా కలెక్టర్ సాంస్కృతక కార్యక్రమాల్లో పాల్గొన్న విద్యార్థిని విద్యార్థులను అభినందించారు. అనంతరం కార్యక్రమంలో పాల్గొన్న విద్యార్థుల కు ప్రశంసా పత్రాలు అందజేశారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ డి వేణుగోపాల్, స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ విద్యా చందన, జిల్లా అధికారులు, విద్యార్థిని, విద్యార్థులు సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

# అంబరాన్ని అంటిన ఎమ్మెల్యే డాక్టర్ తెల్లం వెంకట్రావు జన్మదిన వేడుకలు.

**సీ కే న్యూస్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి, ( సాయి కౌశిక్ ),జనవరి 26,** ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయం వేదికగా స్థానిక ఎమ్మెల్యే డాక్టర్ తెల్లం వెంకట్రావు పుట్టినరోజు సందర్భంగా మండల నాయకుల ఆధ్వర్యంలో ఘనంగా ఏర్పాటు చేశారు. పట్టణ ప్రముఖులు, స్వచ్ఛంద సంస్థలు, డాక్టర్స్, వివిధ సంఘాల నాయకులు, బ్లడ్ ఆర్గనైజర్స్, అన్ని మండలాల కాంగ్రెస్ పార్టీ నాయకులు, యూత్, కార్యకర్తలు, అభిమానులు భారీ సంఖ్యలో తరలివచ్చి ఎమ్మెల్యేకి పుట్టినరోజు శుభాకాంక్షలు తెలిపారు. మండల నాయకుల ఆధ్వర్యంలో భారీ కేక్ ని స్థానిక ఎమ్మెల్యే డాక్టర్ తెల్లం వెంకట్రావు, సతీమణి ప్రవీణ కలిసి కట్ చేశారు. పుట్టినరోజు సందర్భంగా శాలువాతో ఎమ్మెల్యే దంపతులను సన్మానించారు. అనంతరం అన్నదాన కార్యక్రమాన్ని మండల నాయకులు ఏర్పాటు చేశారు. ఈ యొక్క అన్నదాన కార్యక్రమాన్ని ఎమ్మెల్యే డాక్టర్ తెల్లం వెంకట్రావు , సతీమణి ప్రవీణ చేతుల మీదుగా ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో ఐదు మండలాల నాయకులు, యూత్, కార్యకర్తలు, అభిమానులు, వివిధ సంఘాల చైర్మన్స్, డైరెక్టర్లు, తదితరులు పాల్గొన్నారు...



# కురుమ సంఘం ఆధ్వర్యంలో 76వ గణతంత్ర దినోత్సవ జెండా ఆవిష్కరణ.

- జెండా ఆవిష్కరణ చేసిన కురుమ సంఘం అధ్యక్షులు కూనుపురి శంకర్.



**సి కె న్యూస్ వలిగొండ మండలం ప్రతినిధి బాలరాజు జనవరి 26.** యాదాద్రి భువనగిరి జిల్లా వలిగొండ మండల కేంద్రంలోని 76వ గణతంత్ర దినోత్సవ సందర్భంగా మండల ప్రజలకు జిల్లా ప్రజలకుశుభాకాంక్షలు తెలుపుతూ.కురుమ సంఘం అధ్యక్షులు కూనపురి శంకర్ జెండా ఆవిష్కరణ చేసినారు. మీడియా ద్వారా మాట్లాడుతూ స్వాతంత్రం కోసం పోరాటం చేసిన సమరయోధుల వారి ఆశయాలను సాధించాలని ప్రతి ఒక్కరు పట్టుదలతో కృషి చేయాలని మాట్లాడినారు.

ఈ కార్యక్రమంలో ఉపాధ్యక్షులు ఈతాప మల్లేశం కార్యదర్శి గోరిగే శంకరయ్య కాలే బుచ్చయ్య కోశాధికారి,కమిటీ సభ్యులు ఎమ్మె లింగయ్య నారి రమేష్ కనుకల కిష్టయ్య రావుల చంద్రమౌళి జూకంటి బుచ్చయ్య జూకంటి ముత్యాలు రాములు కురుమ సంఘంనాయకులు పాల్గొన్నారు.

# ప్రజాసమస్యల పై సుదీర్ఘకాలం పోరాడిన విప్లవయోధుడు కాసాని.

- రాష్ట్ర మార్క్ ఫెడ్ డైరెక్టర్, డిసిఎంఎస్ చైర్మన్ కొత్వాల.



**సీ కే న్యూస్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి, ( సాయి కౌశిక్),జనవరి 26,** ప్రజాసమస్యలపై సుదీర్ఘకాలం పోరాడిన విప్లవయోధుడు కాసాని అని రాష్ట్ర మార్క్ ఫెడ్ డైరెక్టర్, డిసిఎంఎస్ చైర్మన్ కొత్వాల శ్రీనివాసరావు అన్నారు.

సిపిఎం పార్టీ సీనియర్ నాయకులు కాసాని ఐలయ్య అనారోగ్యంతో శనివారం కొత్తగూడెం ప్రభుత్వ ఆస్పత్రిలో మరణించారు, సుజాతనగర్ లో ఐలయ్య భౌతికకాయానికి కొత్వాల తోపాటు పాల్వంచ కాంగ్రెస్ నాయకులు పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు. ఆయన మృతి పట్ల సంతాపం, సానుభూతి తెలిపారు.

ఈ సందర్భంగా కొత్వాల మాట్లాడుతూ ఐలయ్య కార్మికులు, రైతుల హక్కుల సాధన కోసం నిరంతరం పోరాడిన నేత అని అన్నారు. ప్రజా ఉద్యమాలు చేసి ప్రజా సమస్యలను తీర్చిన నాయకులు ఐలయ్య అని కొత్వాల కొనియాడారు.

ఈ కార్యక్రమంలో కొత్తగూడెం సొసైటీ అధ్యక్షులు మండే హన్మంతరావు, పాల్వంచ మాజీ జడ్పిటిసి యర్రంశెట్టి ముత్తయ్య, పాల్వంచ మండల కాంగ్రెస్ అధ్యక్షులు కోండం వెంకన్న, సుజాతనగర్ మండల కాంగ్రెస్ అధ్యక్షులు చింతలపూడి రాజశేఖర్, సొసైటీ డైరెక్టర్ యర్రంశెట్టి మధుసూదనరావు, సుజాతనగర్ కాంగ్రెస్ నాయకులు అబిద్, చిమడ నాగేశ్వరరావు, మడిపల్లి శ్రీను, భూక్యా హేమరు, భాస్కర్‌లి, తదితరులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ పథకాలను ప్రారంభించిన ఇల్లందు ఎమ్మెల్యే కోరం కనకయ్య




**సి కే న్యూస్ ఇల్లందు నియోజకవర్గ ప్రతినిధి,జనవరి 26,** తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ఇందిరమ్మ ఆత్మీయ భరోసా, ఇందిరమ్మ ఇల్లు, రేషన్ కార్డులు, రైతు భరోసా పథకాలను ఇల్లందు నియోజకవర్గ శాసనసభ్యులు కోరం కనకయ్య, భద్రాద్రి జిల్లా కలెక్టర్ జితేష్ వి పటేల్ పైలెట్ ప్రాజెక్టు కింద భద్రాద్రి కొత్తగూడెం జిల్లా టేకులపల్లి మండలంలోని కోయగూడెం పంచాయతీలో ఎంపికైన కుటుంబాలకు ఆదివారం అందించారు. అర్హులైన ప్రతి ఒక్కరికి ఈ పథకాలు అందించడం జరుగుతుందని గత పాలకులు చెప్పింది కొండంత చేసింది గోరంత అని కానీ కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన హామీలను నెరవేరుస్తూ చేసే అభివృద్ధి కార్యక్రమాలు చూసి ఓర్వలేక గ్రామ సభల్లో అల్లర్లు సృష్టిస్తున్నారని, రానున్న స్థానిక సంస్థ ఎన్నికల్లో బీఆర్ఎస్ కి బుద్ధి చెప్పడానికి ప్రజలు సిద్ధంగా ఉన్నారని ఎమ్మెల్యే కోరం కనకయ్య హెచ్చరించారు.

ఎవరు నిరాశ చెందాల్సిన పనిలేదని అర్హత గల వ్యక్తులు మళ్లీ దరఖాస్తు చేసుకోవచ్చని ఇది నిరంతర ప్రక్రియ అని ప్రజలకు దిశా నిర్దేశం చేశారు. ఈ కార్యక్రమంలో ఇల్లందు నియోజకవర్గ నాయకులు కోరం సురేందర్, డీఎస్ పి చంద్రబాను, తహసీల్దార్ నాగ భవాని, కోయగూడెం మాజీ సర్పంచ్ ఉమా, ఎంపీడీఓ రవీందర్ రావు, సిఐ తాటిపాముల సురేశ్, ఎస్ ఐ శ్రీకాంత్, ఇతర అధికారులు, మండల కాంగ్రెస్ అధ్యక్షులు దేవానాయక్, నాయకులు ఈది గణేష్, మంగిలాల్, సర్దార్, రవి, బండ్ల రజినీ, బండ్ల శ్రీనివాసరావు, లక్కినేని శ్యామ్, మురళీ, జాల మురళీ, ఉదయ్, అశోక్, హనుమంతు, బన్సీ లాల్, కోటి, విజయ్, మూడు గణేష్, నాగేశ్వరావు తదితరులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ సంక్షేమ పథకాలు అందించేందుకు జిల్లా యంత్రాంగం ఎంతగానో కృషి చేస్తుంది.

- జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్..
- ఒక్క పేదవాడు కూడా ప్రభుత్వ సంక్షేమ పథకాలకు దూరం కాకూడదు : ఇల్లందు శాసనసభ్యులు కోరం కనకయ్య.




**సీ కే న్యూస్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి, ( సాయి కౌశిక్ ),జనవరి 26,** అర్హులందరూ సంక్షేమ పథకాలు అందించేందుకు జిల్లా యంత్రాంగం ఎంతగానో కృషి చేస్తుందని జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్ అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపడుతున్న రైతు భరోసా ఇందిరమ్మ ఆత్మీయ భరోసా, రేషన్ కార్డులు మరియు ఇందిరమ్మ ఇండ్లు సంక్షేమ పథకాల అమలులో భాగంగా ఆదివారం ఇల్లందు నియోజకవర్గం లోని టేకులపల్లి మండలం కోయగూడెం గ్రామం లో ఏర్పాటు చేసిన సంక్షేమ పథకాల ప్రారంభోత్సవ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్ ఇల్లందు శాసనసభ్యులు కోరం కనకయ్య తో కలిసి పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఇందిరమ్మ ఇండ్లు రేషన్ కార్డులు కోసం దరఖాస్తు చేసుకున్న వారితో పాటు ఆత్మీయ భరోసా, రైతు భరోసా అందించేందుకు క్షేత్రస్థాయిలో అర్హులైన నిరుపేదలను గుర్తించేందుకు గాను ప్రభుత్వ మార్గదర్శకాలకు అనుగుణంగా జిల్లా, మండల స్థాయి అధికారులు సంయుక్త సమన్వయంతో సర్వేను పక్కాగా నిర్వహించిందన్నారు. సంక్షేమ పథకాల అమలులో జిల్లా యంత్రాంగం ఎంతగానో కృషి చేస్తుందని తెలిపారు.

ఇల్లందు శాసనసభ్యులు కోరం కనకయ్య మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి ఏ ఉద్దేశంతో అయితే ప్రజా పాలన అందిస్తున్నారో, ఆ కోరిక నెరవేరాలని, అర్హులందరికీ సంక్షేమ ఫలాలు అందాలని అన్నారు.ఏ ఒక్క పేదవాడు కూడా ప్రభుత్వ సంక్షేమ పథకాలకు దూరం కాకూడదనే ఉద్దేశం తో పలుమార్లు లబ్ధిదారుల నుంచి అధికారులు దరఖాస్తులు తీసుకోవడం జరుగుతుందని ఆయన స్పష్టం చేశారు. మీ కోసం, మీ సంక్షేమం కోసమే ఈ ప్రజా ప్రభుత్వం పనిచేస్తుందని, పారదర్శకంగా ఎవ్వరి మధ్యవర్తిత్వం లేకుండా అర్హులైన ప్రతి నిరుపేదకు సంక్షేమ పథకాలను అందిస్తామన్నారు.

అనంతరం నూతనంగా ప్రారంభించిన సంక్షేమ పథకాలకు సంబంధించిన ఎంపిక పత్రాలను లబ్ధిదారులకు జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్ మరియు శాసనసభ్యులు కోరం కనకయ్య అందజేశారు.

ఇల్లందు డిఎస్పి చంద్రభాను ,టేకులపల్లి తాసిల్దార్ నాగభవాని , మండల ప్రత్యేక అధికారి శ్రీరామ్ సంబంధితా అధికారులు పాల్గొన్నారు.

# అభాగ్యుల ఆకలి తీరుస్తూ..

రెండు తెలుగు రాష్ట్రాల్లో ఉన్న దేవాలయాలకు తిప్పుతున్న సామాజిక సేవా కార్యకర్త పాలూరి సిద్ధార్థ.



**సీ కే న్యూస్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి, ( సాయి కౌశిక్),జనవరి 26,** ఆంధ్రప్రదేశ్ విజయనగరం జిల్లాలోని రాజ్యం నియోజకవర్గంలో వావిలవలస గ్రామంలో ఉన్న రాహుల్ సౌరబ్ నిత్య అన్నదాన సత్రంలో అనాథలకు అన్నదానం కార్యక్రమం నేటికీ 213 రోజులు అయినట్లు సామాజిక సేవ కార్యకర్త పాలూరి సిద్ధార్థ తెలిపారు. ఎంతోమంది అభాగ్యులు నిరస్రాయుల కు సిద్ధార్థ అనాథాశ్రమం లో అన్నదానం చేస్తూ వారి యొక్క ఆకలి తీరుస్తూ కడుపునింపుతున్నారు. అంతేకాకుండా వారందరిని రెండు తెలుగు రాష్ట్రాల్లో ఉన్న ప్రముఖ పుణ్యక్షేత్రాలకు తీసుకువెళ్లి దైవ దర్శనం చేయిస్తున్నారు. భద్రాద్రి రామయ్య సన్నిధిలో కూడా వీరందరిని తీసుకువచ్చి రెండు మూడు రోజులు పాటు సత్రంలో ఉంచి శ్రీ సీతారామచంద్ర స్వామి అనుగ్రహం కల్పించారు, విజయవాడ తిరుపతి వేములవాడ ఇలా అన్ని దేవాలయాలకు వీరిని వెంటబెట్టుకొని తీసుకువెళ్లి దగ్గరుండి దర్శనాలు చేయిస్తున్నారు సిద్ధార్థ. సిద్ధార్థ సేవా కార్యక్రమాలకు పలువురు ప్రముఖులు ప్రశంసలు పత్రాలు అందజేశారు. సిద్ధార్థ 2014లో ఏపీ ఎన్ ఓటర్ అవార్డు ఈ అవార్డు ఏపీ ఈసీ అందుకున్నట్లు తెలిపారు సిద్ధార్థ. కానీ పెంచి ఉన్నత చదువు చదివించి ఒక స్థాయికి ఎదిగిన కొడుకులు కూడా పట్టించుకోకుండా వదిలేయడంతో వీరందరిని ఎంతో ఆప్యాయంగా చూసుకుంటున్న సిద్ధార్థ ని శభాష్ అంటున్నారు విజయనగరం జిల్లా వాసులు. మీ అందరి సహాయ సహకారాలు వాళ్ల ఇదంతా జరుగుతుందని సిద్ధార్థ తెలిపారు. ఇంకా ఎవరైనా దాతలు ఉంటే 9618961868 నెంబర్ కి ఫోన్ చేయగలరని సిద్ధార్థ వేడుకుంటున్నారు.

# శక్తి వంచన లేకుండా గ్రామాల అభివృద్ధికి పాటుపడతా:-ఎమ్మెల్యే బీఎల్ఆర్



**వేములపల్లి సీకే న్యూస్ జనవరి 26:** శక్తి వంచన లేకుండా గ్రామాల అభివృద్ధికి పాటుపడతానని ఎమ్మెల్యే భత్తుల లక్ష్మారెడ్డి అన్నారు. ఆదివారం మండలంలోని అన్నపురెడ్డిగూడెం గ్రామంలో ప్రభుత్వం ప్రవేశపెట్టిన రేషన్ కార్డులు, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా, ఇందిరమ్మ ఇల్లు, రైతు భరోసా కార్యక్రమాలను ప్రారంభించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ అధికారులు, ప్రజాప్రతినిధులు, రాజకీయ నాయకులు సమన్వయంతో పని చేయాలన్నారు. అర్హులైన వారందరికీ సంక్షేమ పథకాలు అందిస్తామన్నారు. నిరంతర ప్రక్రియ అని అర్హులైన వారు దరఖాస్తు చేసుకున్నట్లయితే పరిశీలించి అందిస్తామన్నారు. గ్రామంలో 46 మంది లబ్ధిదారులకు గాను 16 మందికి రేషన్ కార్డులు,240 మందికి గాను నూటముప్పై ఐదు మంది లబ్ధిదారులకు ఇందిరమ్మ ఇండ్లు, 21 మంది లబ్ధిదారులకు ఆత్మీయ భరోసా,అర్హత ఉన్న రైతులు అందరికీ రైతు భరోసా అందిస్తున్నట్లు తెలిపారు. కాంగ్రెస్ పార్టీలో ఏలాంటి విభేదాలు సృష్టించవద్దని,పార్టీ ఆదేశాలను ధిక్కరిస్తే కఠిన చర్యలు ఉంటాయన్నారు. ఈ కార్యక్రమంలో సబ్ కలెక్టర్ అమిత్ నారాయణ్,స్పెషల్ ఆఫీసర్ బి శ్రీనివాసరావు,పిఎసిఎస్ చైర్మన్ జడ రాములు యాదవ్, ఎమ్మార్వో పుష్పలత,ఎమ్మార్వో పుష్పలత ఎండిఓ శారదా దేవి, మెండే లింగ నరసయ్య,మెండే శీను,సంద్రాల వెంకన్న తదితరులు పాల్గొన్నారు.

# కురుమ సంఘం ఆధ్వర్యంలో 76వ గణతంత్ర దినోత్సవ జెండా ఆవిష్కరణ.

**జెండా ఆవిష్కరణ చేసిన కురుమ సంఘం అధ్యక్షులు కూనుపురి శంకర్.**

**సి కె న్యూస్ వలిగొండ మండలం ప్రతినిధి బాలరాజు జనవరి 26.** యాదాద్రి భువనగిరి జిల్లా వలిగొండ మండల కేంద్రంలోని

76వ గణతంత్ర దినోత్సవ సందర్భంగా మండల ప్రజలకు జిల్లా ప్రజలకుశుభాకాంక్షలు తెలుపుతూ. కురుమ సంఘం అధ్యక్షులు కూనపురి శంకర్ జెండా ఆవిష్కరణ చేసినారు. మీడియా ద్వారా మాట్లాడుతూ స్వాతంత్రం కోసం పోరాటం చేసిన సమరయోధుల వారి ఆశయాలను సాధించాలని ప్రతి ఒక్కరు పట్టుదలతో కృషి చేయాలని మాట్లాడినారు.

ఈ కార్యక్రమంలో ఉపాధ్యక్షులు ఈతాప మల్లేశం కార్యదర్శి గోరిగే శంకరయ్య కాలే బుచ్చయ్య కోశాధికారి,కమిటీ సభ్యులు ఎమ్మె లింగయ్య నారి రమేష్ కనుకల కిష్టయ్య రావుల చంద్రమౌళి జూకంటి బుచ్చయ్య జూకంటి ముత్యాలు రాములు కురుమ సంఘంనాయకులు పాల్గొన్నారు.






**సి కె న్యూస్, సికింద్రాబాద్ ప్రతినిధి గంజి వాసుదేవ్,** 76వ గణతంత్ర దినోత్సవ సందర్భంగా సికింద్రాబాద్ రేతి ఫైల్ బస్ స్టేషన్ లో జాతీయ జెండా ఆవిష్కరించి శుభాకాంక్షలు తెలియజేసిన డిప్యూటీ రీజినల్ మేనేజర్ భీమ్ రెడ్డి. ఈ సందర్భంగా భీమ్ రెడ్డి మాట్లాడుతూ డాక్టర్ బి. ఆర్ అంబేద్కర్ ప్రపంచంలోనే అతి పెద్ద రాజ్యాంగం రూపొందించి మనకు అందించారని, జనవరి 26 రాజ్యాంగం అమల్లోకి వచ్చిన రోజని, మన దేశ పునాదులు గట్టిగా ఉన్నాయని అంటే దాని కారణం మన రాజ్యాంగమని చెప్పడానికి ఎలాంటి సందేహం లేదని అన్నారు. ఈ కార్యక్రమంలో ఆర్ బి ఎస్ ఎస్ ఎం. డి హంసమ్మ, కంట్రోలర్స్ సిద్ధి జంగయ్య, ఎం కమలాకర్ గౌడ్, ఎండి యూసఫ్, మరియు విజిలెన్స్ సిబ్బంది పాల్గొన్నారు

# మండల పరిషత్ ప్రాథమిక పాఠశాలలో గణతంత్ర దినోత్సవ వేడుకలు

మహనీయుల వేషధారణలో చిన్నారులు



**సి కె న్యూస్ ఆత్మకూర్ ఎం రిపోర్టర్ షేక్ అజీజ్**
76వ గణతంత్ర దినోత్సవ సందర్భంగా మండల పరిషత్ ప్రాథమిక పాఠశాల పల్లెర్లలో మహనీయుల వేషధారణలో విద్యార్థులు పల్లెర్ల గ్రామంలోని జెండా ఆవిష్కరణ సందర్భంగా పిల్లలు మహనీయుల వేషధారణ చూసి గ్రామంలోని పెద్దలంతా పిల్లలని ప్రశంసించడం జరిగింది ఈ కార్యక్రమానికి పెద్దలంతా హాజరవడం జరిగింది

# ఆత్మకూర్ సబ్ పోస్ట్ ఆఫీస్ లో 76వ గణతంత్ర దినోత్సవ వేడుకలు



**సి కె న్యూస్ ఆత్మకూర్ ఎం రిపోర్టర్ షేక్ అజీజ్**
76వ గణతంత్ర దినోత్సవ సందర్భంగా సబ్ పోస్ట్ ఆఫీస్ లో ఎస్ పి ఎం అమర్నాథ్ గారు జాతీయ జెండా ఆవిష్కరణ ఘనంగా నిర్వర్తించారు జహంగీర్ మతిన్ ఫరూక్ స్వాతి హారిక త్రిష తదితరులు పాల్గొన్నారు

# ప్రజా పాలన లో నాలుగు సంక్షేమ పథకాల కు శ్రీకారం.

● మంత్రివర్యులు ఉత్తమ్ కుమార్ రెడ్డి ద్వారా ప్రారంభం.

సి కే న్యూస్ వలిగొండ మండలం ప్రతినిధి బాలరాజు జనవరి 26.యాదాద్రి భువనగిరి జిల్లా వలిగొండ మండల పరిధిలోని నాతలగూడెం గ్రామంలో.

ప్రజా పాలనలో నాలుగు సంక్షేమ పథకాలు శ్రీకారం కార్యక్రమానికి వచ్చిన తెలంగాణ రాష్ట్ర నీటిపారుదల శాఖ మరియు పౌరసరఫరాల శాఖ మంత్రులు ఉత్తంకుమార్ రెడ్డి పాల్గొని ప్రారంభించి.

ఆయన మీడియాతో మాట్లాడుతూ.

గత పది సంవత్సరాల నుండి రేషన్ కార్డుల కోసము, ఇండ్ల కోసము,సంక్షేమ పథకాల కోసమో, ప్రజలు ఎదురుచూసిన టిఆర్ఎస్ ప్రభుత్వం పట్టించుకోలేదని. ఇప్పుడు కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చినంక,నిజమైన అర్హులకు సంక్షేమ పథకాలు వస్తాయని టిఆర్ఎస్ వాళ్ళ మాటలు, బిజెపి వాళ్ళ మాటలు,నమ్మి మోసపోవద్దని ఇందిరమ్మ పాలనలో ఇంకా ఎవరైనా అర్హతగల వారు ఉంటే దరఖాస్తు చేసుకోవచ్చని, ఇది నిరంతర ప్రక్రియఅని మాట్లాడినారు. ఈ కార్యక్రమంలో ఎంపీ శ్యామల కిరణ్ కుమార్ రెడ్డి, ఎమ్మెల్యే కుటుంబం అనిల్ కుమార్ రెడ్డి, కలెక్టర్ హనుమంతరావు, ఆర్డిఓ ఎమ్మార్వో ఎండిఓ అధికారులు మరియు కాంగ్రెస్ పార్టీ మండల నాయకులు జిల్లా నాయకులు పాశం సత్తిరెడ్డి వాకిటి అనంతరెడ్డి కనుకల కిష్టయ్య పబ్బు ఉపేందర్ కాసుల వెంకన్న కొండూరు భాస్కర్ తుమ్మల శ్రీను రేఖల ప్రభాకర్



బెలిదీ నాగేశ్వర్ భీమా నాయక్ గరిసె రవి బద్దం సంజీవరెడ్డి జక్కజంగారెడ్డి ఈ తాప రాములు రేసు బుచ్చిరెడ్డి మామిడి సత్తి రెడ్డి పులిపలుపుల రాములు గౌడ్ బొడిగ నరసింహ పాల్గొన్నారు

# దేశ అంతర్గత భద్రతలో పోలీసు శాఖ కృషి వెలకట్టలేనిది

**శాంతి భద్రతల పరిరక్షణే ధ్యేయంగా పోలీసులు పనిచేయాలి: సీపీ సుధీర్ బాబు ఐపీఎస్**

**స్వాతంత్ర్య సమరయోధులు, పోలీసు అమరవీరుల త్యాగాలను అందరూ స్మరించుకోవాలి**



సికే న్యూస్ మేడ్చల్ మల్కాజ్గిరి జిల్లా స్టాఫ్ రిపోర్టర్

రాచకొండ కమీషనరేట్ పరిధిలోని అంబర్ పేట సిఎఆర్ హెడ్ క్వార్టర్స్ లో జరిగిన 76వ గణతంత్ర దినోత్సవ వేడుకలను పురస్కరించుకుని సీపీ శ్రీ సుధీర్ బాబు ఐపీఎస్ గారు జాతీయ జెండాను ఆవిష్కరించి, సిబ్బందికి, ప్రజలకు శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో కమీషనర్ గారు మాట్లాడుతూ.. దేశరక్షణలో సైన్యం ఎంత గొప్ప పాత్ర పోషిస్తోందో దేశ అంతర్గత భద్రతలో పోలీసు శాఖ కూడా అంతే గొప్పగా కృషి చేస్తోందని పేర్కొన్నారు. రాచకొండ పరిధిలో శాంతి భద్రతల పరిరక్షణలో సివిల్, ట్రాఫిక్, క్రైం వంటి ప్రధాన విభాగాలతో పాటు ఏఆర్ విభాగం కూడా ఎంతో సమర్థవంతంగా పనిచేస్తోందని పేర్కొన్నారు. ఎన్నో సమస్యాత్మక పరిస్థితుల్లో ఘర్షణల నివారణలో, పండుగల బందోబస్తు, ఎన్నికల బందోబస్తు నిర్వహణ, గణేష్ నిమజ్జనం ఊరేగింపు వంటి విధుల నిర్వహణలో ఆర్మ్డ్ రిజర్వు పోలీసుల కృషి ఎంతో ఉందని అభినందించారు. తమ విధి నిర్వహణలో నిబద్ధత కలిగి ఉండాలని, తప్పులను పునరావృతం చేయకూడదని పేర్కొన్నారు. నూతనంగా జాయిన్ అయిన అధికారులు, కానిస్టేబుళ్లు సీనియర్ అధికారుల అనుభవం నుండి మెళకువలు నేర్చుకోవాలని, ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు పని చేయాలని సూచించారు. సమిష్టి కృషితోనే శాంతి భద్రతల పరిరక్షణ సాధ్యం అవుతుందని, పోలీసులు అందరూ కలసికట్టుగా ఒక కుటుంబంలా పని చేయాలని, విజిబుల్ పోలీసింగ్ కు అధిక ప్రాధాన్యం ఇవ్వాలని సూచించారు. ప్రజలకు సత్వర సేవలు అందించడంలో రాచకొండ పోలీసులు చేస్తున్న కృషిని అభినందించి, ప్రజలకు సేవ చేసేందుకు సిబ్బంది పునరంకితం కావాలని సూచించారు. ఏఆర్ విభాగపు సిబ్బంది సంక్షేమం కోసం మెడికల్ క్యాంపుల నిర్వహణ, ఉచిత రోగ నిర్ధారణ పరీక్షల వంటి కార్యక్రమాలను నిర్వహించడం జరిగింది అని తెలిపారు. భవిష్యత్తులో కూడా వారి సంక్షేమం కోసం మరిన్ని కార్యక్రమాలు చేపడతామని పేర్కొన్నారు. తమ బాధ్యతలు నిర్వర్తిస్తూ స్వాతంత్ర్య సమరయోధులు, పోలీసు అమరవీరుల అమర త్యాగాలను స్మరించుకోవాలని సిబ్బందికి సీపీ సూచించారు. ఈ కార్యక్రమంలో డిసిపి క్రైమ్స్ అరవింద్ బాబు, ఎస్ ఓ టి డి సి పి మురళీధర్, డిసిపి శ్యాంసుందర్, అదనపు డీసీపీ ఏఆర్, ఏసిపిలు మరియు ఇతర అధికారులు పాల్గొన్నారు.

# కిస్తారామ్ యాక్సిస్‌లో 212 వి కార్ప్స్ ఆధ్వర్యంలో ఘనంగా 76వ గణతంత్ర వేడుకలు.





సీ కే న్యూస్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి, ( సాయి కౌశిక్),జనవరి 26,కిస్తారామ్ యాక్సిస్‌లో 212 వి కార్ప్స్ ఆఫ్ సెంట్రల్ రిజర్వ్ పోలీస్ ఫోర్స్ ద్వారా 76వ గణతంత్ర దినోత్సవాన్ని ఘనంగా జరుపుకున్నారు, ఈ సమయం లో, కిస్టారామ్ యాక్సిస్ యొక్క అన్ని శిబిరాల్లో సైనికులు మరియు సీనియర్ అధికారులు ఉన్నారు. గ్రామస్తులతో కలిసి జెండా ఎగురవేయడంతో పాటు అన్ని శిబిరాల్లో పౌరకార్మిక కార్యక్రమాలు నిర్వహించి శిబిరాల సమీపంలోని చుట్టు పక్కల గ్రామాల ప్రజలకు అవసరమైన వస్తువులను మరియు మందులు కూడా పంపిణీ చేశారు. అదే క్రమంలో 76వ గణతంత్ర దినోత్సవాన్ని అత్యంత వైభవంగా నక్సల్స్ ప్రభావిత ప్రాంతం డబ్బమార్క క్యాంప్‌లో 212 వి వాహిని కమాండెంట్ దీపక్ కుమార్ శ్రీవాస్తవ ఘనంగా నిర్వహించి డబ్బా మార్క గ్రామం మరియు చుట్టుపక్కల గ్రామస్తులకు అవసరమైన వస్తువులను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా సివిక్ యాక్షన్ ప్రోగ్రామ్ లో కమాండెంట్ మాట్లాడుతూ నక్సల్ భావజాలానికి దూరంగా ఉండి సమాజ స్రవంతిలో చేరాలని సామాన్య ప్రజలకు పిలుపునిచ్చారు. అలాగే నూతన శిబిరం ప్రారంభించిన తర్వాత మొబైల్ టవర్లు, విద్యుత్, రోడ్లు సహా అన్ని ఇతర సౌకర్యాలు గ్రామస్తులకు చేరుతున్నాయని తెలియజేశారు. కమాండెంట్ సమక్షంలో



గ్రామస్తులకు భోజనం కూడా అందించారు.

అదే క్రమంలో ఈ త్రివర్ణ ర్యాలీని విజయవంతం చేసేందుకు 212వ వాహిని ప్రధాన కార్యాలయం ఎటపాకలో త్రివర్ణ పతాక ర్యాలీ నిర్వహించారు. సబార్డినేట్ అధికారులు, సైనికులు మరియు సామాన్య ప్రజలు ఉత్సాహంగా పాల్గొన్నారు.

# పిచ్చికులపాడు లో ఘనంగా 76 వ గణతంత్ర దినోత్సవ వేడుకలు.






సీ కే న్యూస్ ఎటపాక ప్రతినిధి, ( సాయి కౌశిక్),జనవరి 26,అల్లూరి సీతారామ జిల్లా, ఎటపాక మండలం పిచుకలపాడు గ్రామ పంచాయతీ సచివాలయం వద్ద 76 వ గణతంత్ర దినోత్సవ వేడుక ఘనంగా నిర్వహించారు. పిచ్చుకలపాడు సర్పంచ్ బాదావత్ రాంబాబు గణతంత్ర దినోత్సవ సందర్భంగా పిల్లలను ఉద్దేశించి మాట్లాడుతూ ఎందరో తమ ప్రాణాలను పణంగా పెట్టి దేశానికి స్వాతంత్రం తీసుకొచ్చాక మన రాజ్యాంగాన్ని మనమే రాసుకొని మన చట్టాలను మనమే రూపొందించుకొని స్వేచ్ఛ స్వాతంత్రం ప్రతి భారతీయుడి కి అందాలన్న లక్ష్యంతో రాజ్యాంగాన్ని రూపొందించుకొని జనవరి 26 నుండి భారత రాజ్యాంగాన్ని అమల్లోకి తీసుకు వచ్చారని అందుకే జనవరి 26 గణతంత్ర దినోత్సవం గా దేశ ప్రజలు జరుపుకుంటున్నారని తెలిపారు. దేశంలో శాంతి సమగ్రతను కాపాడేందుకు విద్యార్థులు ముందుండాలని కోరారు. విద్యార్థి దశనుండే క్రమశిక్షణ అలవాటు చేసుకుంటూ దేశ ప్రతిష్టను పెంచే విధంగా విద్యార్థులు ఉత్తమ పౌరులుగా ఎదగాలని కోరారు. ప్రపంచ వ్యాప్తంగా అన్ని ప్రధాన దేశాలలో మన భారత విద్యార్థులే రాణిస్తున్నారని ఎంతోమంది మేధావులు మనదేశంలోనే స్వేచ్ఛ వాతావరణం లో విద్యను అభ్యసించి ప్రపంచంలో రాణిస్తున్నారని అది మన దేశం యొక్క గౌరవ



ప్రతిష్టలను పెంచుతుందని స్పష్టం చేశారు. ఏజెన్సీ ప్రాంతంలో విద్యార్థులకు ఉన్నతమైన విలువలతో కూడిన విద్యను అందించేందుకు ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం అన్ని సంక్షేమ పథకాలు అందించడంలో ముందు ఉండి కృషి చేస్తున్నాయని తెలిపారు. గణతంత్ర దినోత్సవ సందర్భంగా కొంతమందిని సత్కరించారు.

ఈ కార్యక్రమంలో , బానోత్ అర్జీ నాయక్, మాలోత్ శంకర్, బోడ వీరన్న, బోడ శ్రీను, ఆర్.ఎం.పి శ్రీను, మరియు పిచ్చికులపాడు గ్రామ పెద్దలు, ప్రజా ప్రతినిధులలు, పంచాయతీ సెక్రటరీ, సచివాలయ సిబ్బంది, పేసా చట్టం ఉపాధ్యకులు, కార్యదర్శి పెద్ద ఎత్తున ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

# పేరూరు పోలీస్ స్టేషన్ లో ఘనంగా గణతంత్ర దినోత్సవ వేడుకలు



సికే న్యూస్ వాజేడు మండల ప్రతినిధి షేక్ రహీమ్ :ములుగు జిల్లా వాజేడు మండలం పేరూరు పోలీస్ స్టేషన్ లో ఎస్ఐ కృష్ణ ప్రసాద్ ఆధ్వర్యంలో ఘనంగా గణతంత్ర దినోత్సవ వేడుకలు జరిగాయి..ఈ కార్యక్రమము లో ఎస్ఐ కృష్ణ ప్రసాద్ మాట్లాడుతూ భారత రాజ్యాంగం దేశ ప్రగతికి, ప్రజా సమస్యలకు ఒక దర్పణంలా, ప్రపంచానికి ఒక దిక్సూచి లా పనిచేస్తుంది అలాగే మన ఇల్లు కావచ్చు, ఒక పాఠశాల కావచ్చు, ఒక దేశం కావచ్చు మన ఇష్టం వచ్చినట్లు సాగితే అది నావికుడు లేని ఓడలా నడుస్తుంది.ప్రతి దానికి ప్రవర్తన నియమావాళి చట్టం ఉంటే ఒక క్రమ శిక్షణ వస్తుంది ఈ రాజ్యాంగము కూడా మన దేశ అత్యున్నత చట్టం అని రాజ్యాంగం అమలులోకి వచ్చిన తర్వాత భారత దేశంలోనీ ప్రతి పౌరుడికి ప్రాథమిక హక్కులు లభించాయి అని అదేవిధంగా రాజ్యాంగం మనకు కొన్ని బాధ్యతలను కూడా గుర్తు చేస్తుంది అని ఆయన తెలియజేశారు. మనతో సహా పౌరులందరు ఈ రాజ్యాంగాన్ని అనుకరించే నడుచుకోవాలని దేశ రాజ్యాంగము కంటే గొప్పది ఏది లేదని అది మనకు ఒక పవిత్ర గ్రంథం అని ఆయన అన్నారు. ఈ కార్యక్రమం లో సివిల్ పోలీస్ సిబ్బంది,సియార్పీఎఫ్ బలగాలు తదితరులు పాల్గొన్నారు.

# రాంపురం ప్రాథమిక పాఠశాల నందు ఘనంగా గణతంత్ర దినోత్సవ సంబురాలు



సికే న్యూస్ వాజేడు మండల ప్రతినిధి :షేక్ రహీమ్ :వాజేడు మండలంలోని రాంపురం ప్రాథమిక పాఠశాల నందు 76 వ గణతంత్ర దినోత్సవాన్ని ఘనంగా జరుపుకున్నారు. పాఠశాల ప్రధానోపాధ్యాయుడు అయినటువంటి షేక్ సిరాజుద్దీన్ విద్యార్థులను ఉద్దేశిస్తూ గణతంత్ర దినోత్సవ ప్రాముఖ్యతను గురించి ప్రసంగించారు.

భారతదేశానికి స్వాతంత్రం వచ్చాక, పరాయి పరిపాలన నుంచి విముక్తులయ్యాక, భారతదేశాన్ని పరిపాలించడానికి ఒక దిక్సూచి అవసరం అయిందని, దానికోసం ఒక ధృడమైన రాజ్యాంగాన్ని రచించుకొని మనకు మనమే పరిపాలించుకోవడానికి చట్టాలను రూపొందించుకొన్నామని, 1950 జనవరి 26 నుండి సగర్వంగా గణతంత్ర దేశంగా భారతదేశం రూపొందింది అని అన్నారు. ఆ రోజు నుంచే మనకు మనమే పరిపాలించుకోవడానికి ప్రజల కోసం ప్రజల చేత ప్రభుత్వాన్ని ఏర్పరచుకోవడం మొదలయ్యిందని తెలిపారు.

ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధి గా విచ్చేసిన , పేరూరు ప్రభుత్వ ఆసుపత్రి డాక్టర్ అయినటువంటి బి .తరుణ్ విద్యార్థులకు గణతంత్ర దినోత్సవ శుభాకాంక్షలు తెలుపుతూ, గణతంత్ర దినోత్సవ ఆవశ్యకతను వివరిస్తూ, నేటి విద్యార్థులు రేపటి భావి భారత పౌరులుగా ఎదిగి దేశాన్ని ముందుకు నడిపించాలని ప్రసంగించారు. ఈ కార్యక్రమంలో రాంపురం ప్రాథమిక పాఠశాల ఉపాధ్యాయురాలు ఎస్.రజిత, ఛైర్మన్ అయిన బొల్లె రామయ్య ఇతర పాఠశాల సిబ్బంది, గ్రామ పెద్దలు, గ్రామ ప్రజలు, విద్యావేత్తలు పాల్గొన్నారు.

# జవహర్ నగర్ మున్సిపల్ కార్యాలయం నందు ఘనంగా 76 గణతంత్ర దినోత్సవ వేడుకలు



సి కె న్యూస్ మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా స్టాఫ్ రిపోర్టర్ రంజిత్ :మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా జవహర్ నగర్ మునిసిపల్ కార్యలయం నందు మేయర్ శ్రీమతి దొంత గాని శాంతి కోటేష్ గౌడ్ మరియు డిప్యూటీ మేయర్ రెడ్డి శెట్టి శ్రీనివాస్ గుప్తా ఆధ్వర్యంలో గౌరవ మునిసిపల్ కమీషనర్ డి. డాకు నాయక్ గణతంత్రదినోత్సవంను,పురస్కరించుకొని జెండా ఆవిష్కరణ కార్యక్రమం నిర్వహించడం జరిగినది. ఈ సందర్భంగా కమిషనర్ డి డాకు నాయక్ మాట్లాడుతూ మహాత్మా గాంధీ మరియు డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ వంటి మహానీయుల జీవితాలు వారి సిద్ధాంతాలు మరియు దేశాభివృద్ధిలో వారు పోషించిన కీలక పాత్రలను ప్రస్తావించారు అంబేద్కర్ త్యాగం వల్లే ప్రతి పౌరుడికి హక్కులు మరియు సమానత్వం లభించిందని పైన చూపించిన మార్గం ప్రజలకు మార్గదర్శకంగా ఉండాలని అన్నారు ఈ కార్యక్రమంలో మునిసిపల్ మేనేజర్ నగేష్ బాబు, ఆర్ ఓ వెంకటేష్, జూనియర్ అసిస్టెంట్ లు కార్పొరేటర్లు, కో ఆప్షన్ సభ్యులు, మరియు మునిసిపల్ సిబ్బంది పాల్గొనడం జరిగినది.